ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5

అనకాపల్లి
జిల్లా వార్తలు
ఆదివారం 12 అక్టోబరు 2025

రోగుల జీవితాల్లో వెలుగులు నింపుతూ..
» విమ్స్‌లో స్పైనల్ అండ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్ ద్వారా వెన్నుముక, నాడీ వ్యవస్థ సమస్యలకు అత్యాధునిక వైద్య సేవలు
» రెండేళ్లుగా వేలాది మంది రోగులకు సాంత్వన చేకూరుస్తున్న వైద్య నిపుణులు
- 8లో

రక్తమోడుతున్న రైలు పట్టాలు

పట్టాలు దాటుతూ, రైలు నుంచి జారిపడి మృతి చెందుతున్న ప్రయాణికులు

- » ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారు మరికొందరు..
- » గత ఐదేళ్లలో 344 మంది మృత్యువాత
- » రైల్వే పోలీసులు అవగాహన కల్పిస్తున్నా తగ్గని ప్రమాదాలు


పట్టణంలో రైల్వే వంతెన వద్ద గల మలుపు

పాయకరావుపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్ ప్రయాణం.. నిర్లక్ష్యం.. అజాగ్రత్త కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. రైలు పట్టాలపై శవాలుగా తేలుతున్నారు. తుని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో గత దశాబ్ద కాలంలో వందల మంది రైలు పట్టాల వద్ద మృతి చెందారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.


ఫుట్‌పాత్‌పై కూర్చుని ప్రమాదకర స్థితిలో ప్రయాణాలు చేస్తున్న దృశ్యం

తుని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నుంచి కశింకోట వరకు, అదే విధంగా కాకినాడ జిల్లాలో తుని నుంచి పిఠాపురం వరకు ఉంది. సుమారు 100 కిలోమీటర్ల పరిధి ఉన్న ప్రాంతంలో తరచూ ఎక్కడో ఒకచోట రైలు ప్రమాదాలు జరుగుతూ పలువురు మృత్యువాత పడుతున్నారు. ముఖ్యంగా ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కిక్కిరిన ప్రయాణికులతో ఉంటున్న జనరల్ బోగీల్లో బాత్‌రూమ్ వద్ద నిలబడిన వారితో పాటు ఫుట్‌పాట్‌పై ప్రమాదకర పరిస్థితుల్లో కూర్చున్నవారు పలువురు ప్రమాదవశాత్తూ రైలు నుంచి జారిపడి మృతి చెందుతున్నారు. రెండ్రోజుల క్రితం తుని గుల్లిపాడు రైల్వే స్టేషన్ల మధ్యలో గొడిచెర్ల కొత్తూరు గ్రామ సమీపంలో ఒకే రోజు రెండు రైళ్ల నుంచి ఇద్దరు ప్రమాదవశాత్తూ జారిపడి మృతిచెందిన విషయం తెలిసిందే. అదే విధంగా తుని నుంచి కశింకోట వరకు రైలు పట్టాలను ఆనుకుని, సమీపంలో పలు గ్రామాలు ఉండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తరచూ పట్టాలు దాటుతూ రాకపోకలు సాగిస్తుంటారు. ఆయా సమయాల్లో దూరంగా కనిపిస్తున్న రైలు దగ్గరకు వచ్చేసరికి పట్టాలు దాటేయ వచ్చనే ఆలోచనతో పలువురు ప్రమాదకర పరిస్థితుల్లో పట్టాలు దాటుతూ మృతి చెందుతున్నారు. ఎక్కువగా మలుపులు ఉన్నచోట్ల రైలు దగ్గరకు వస్తేనే గాని కనిపించని కారణంగా కొంతమంది మృత్యువాత పడుతున్నారు. ముఖ్యంగా గుల్లిపాడు, నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ల మధ్య పెద్ద మలుపు ఉండడంతో ఈ ప్రాంతంలో రైలు దగ్గరకు వస్తేనే గాని ... మిగతా 8వ పేజీలో

నేడు మంత్రి లోకేశ్ రాక

రుషికొండ హిల్ నంబర్-3పై సిఫీ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

- » అనంతరం పార్టీ కార్యాలయానికి...
- » మధ్యాహ్నం 2.30 గంటల నుంచి పీఎం పాలెం స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్‌ను తిలకించనున్న మంత్రి

విశాఖపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదివారం నగరానికి వస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి తొమ్మిది గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు.



ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డుమార్గంలో బయలుదేరి 9.50 గంటలకు రుషికొండ ఐటీ పార్కులోని హిల్ నంబరు-3కు చేరుకుని సిఫీ డేటా సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి నగరంలోని పార్టీ కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి 2.30 గంటలకు పీఎం పాలెం క్రికెట్ స్టేడియానికి వెళ్లి భారత్-ఆస్ట్రేలియా మహిళా జట్ల మధ్య జరగనున్న వన్డే మ్యాచ్‌ను తిలకిస్తారు. రాత్రి 11 గంటలకు స్టేడియం నుంచి విమానాశ్రయానికి చేరుకుని ప్రత్యేక విమానంలో గన్నవరం వెళతారు. కాగా హిల్-3పై సిఫీ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తున్న నేపథ్యంలో ఏపీఐఐసీ హిల్-3కు వెళ్లే రోడ్‌లో రాత్రిపూట లైటింగ్ ఏర్పాటుచేశారు.

రూ.4.5 కోట్లతో కొత్తూరులో మెగా పార్కు

- » శంకుస్థాపన చేసిన వీఎంఆర్‌డిఏ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యే

- వార్త 8 పేజీలో

ఆక్రమణదారుల బరితెగింపు

రాయపుర అగ్రహారంలో చెలరేగిపోతున్న వైనం

- » బోడి మెట్ట, గొల్లలపాలెంలో గెడ్డ వాగు స్థలాల ఆక్రమణ
- » రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నా మారని తీరు


రాయపురఅగ్రహారంలో బోడి మెట్ట స్థలాన్ని చదును చేసిన దృశ్యం

సబ్బవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయపురఅగ్రహారంలో ఆక్రమణ దారులు చెలరేగిపోతున్నారు. రెవెన్యూ అధికారుల హెచ్చరికలను సైతం బేఖాతరు చేస్తున్నారు. గొల్లలపాలెంలో గెడ్డ వాగును కూడా ఆక్రమించేశారు.

వంగలి రెవెన్యూ పరిధిలో మారిటైం యూనివర్సిటీ, పెట్రో వర్సిటీలు ఉండడంతో ఇక్కడి భూములకు డిమాండ్ పెరిగింది. ఆ వర్సిటీలకు ప్రధాన రహదారి రాయపురఅగ్రహారం మీదుగానే ఉండడంతో ఆ గ్రామంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఇక్కడ గజం రూ.6 వేలు నుంచి రూ.8 వేలు వరకు పలుకుతోంది. దీంతో ఇక్కడి కొందరు చోటా నాయకుల కళ్లు బోడి మెట్టపై పడ్డాయి. సర్వే నంబరు 60లో 65.20 ఎకరాల్లో బోడి మెట్ట విస్తరించి ఉండగా, దీని చుట్టూ ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఒక పక్క కాలనీ ఉంది, మరో పక్క వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు ఉన్నాయి. ఇక్కడ ఎవరూ ఇల్లు కట్టుకోకపోవడంతో ఆ స్థలాలను కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. ఎక్స్‌కవేటర్లతో స్థలాలను చదును చేస్తున్నారు. షెడ్లు, పాకలు వేసేందుకు యత్నిస్తున్నారు. రెవెన్యూ అధికారులు వెళ్లే సమయానికి అక్కడ ఎవరూ ఉండడం లేదు. శుక్రవారం ఒక వ్యక్తి సుమారు 50 సెంట్ల స్థలాన్ని కబ్జా చేసేందుకు


మూడేళ్ల క్రితం రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

ప్రయత్నించగా, స్థానికులు ఇచ్చిన సమాచారంతో వీఆర్వో కామరాజు వెళ్లి అడ్డుకున్నారు. ఆక్రమణలకు పాల్పడితే కేసు నమోదు చేస్తామని తహశీల్దార్ హెచ్చరించారు.

గొల్లలపాలెంలో గెడ్డవాగు కబ్జా

అనకపల్లి- దువ్వాడ రోడ్డు ప్రధాన రహదారిలో గొల్లలపాలెం గ్రామానికి ఆనుకొని సర్వే నంబరు 249లో సుమారు 69 సెంట్లలో గెడ్డవాగు ఉంది. గత కొన్ని రోజులుగా గెడ్డవాగును ఆక్రమించేందుకు కొంత మంది విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. మూడేళ్ల క్రితం వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ గెడ్డవాగు స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నించగా, అప్పటి అధికారులు అడ్డుకొని హెచ్చరిక బోర్డు పెట్టారు. గత ఆగస్టు 23న గెడ్డవాగు స్థలానికి ప్రహరీ నిర్మిస్తుండగా తహశీల్దార్ బి చిన్నికృష్ణ ఆదేశాల మేరకు ఆర్ఐ వీరయ్య, వీఆర్వో దేముడుబాబు పోలీసుల సహకారంతో అడ్డుకొని ఎక్స్‌కవేటర్‌తో ప్రహరీ నిర్మాణం కూల్చివేశారు. తాజాగా శుక్రవారం మళ్లీ ప్రహరీ నిర్మాణం చేపడుతుండగా సమాచారం తెలిసి ఆర్ఐ వీరయ్య, వీఆర్వో దేముడుబాబు అక్కడకు చేరుకున్నారు. ఆక్రమణను అడ్డుకునేందుకు ప్రయ త్నించగా కొందరు ప్రతిఘటించారు. దీనిపై తహశీల్దార్ బి.చిన్నికృష్ణ వివరణ కోరగా, సోమవారం పోలీసు బందోబస్తుతో ఆక్రమణలను తొలగిస్తామన్నారు. అడ్డుకు న్నవారిపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేస్తామన్నారు. రాయపురఅగ్రహారంలో పదేపదే సమస్య వస్తుందని, అక్కడ కూడా నిఘా పెడతామన్నారు. వాస్తవంగా ఎవరికి డీపట్టాలు ఉన్నాయో రికార్డులు పరిశీలించి. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గోవాడ మహాజన సభ నిర్వహించాల్సిందే..

వాయిదా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- » క్రషింగ్ కొనసాగించకపోతే ఆందోళన
- » రైతు సంఘం, సీఐటీయూ నేతల హెచ్చరిక


విలేకరులతో మాట్లాడుతున్న రైతుసంఘం, సీఐటీయూ నాయకులు కర్రి అప్పారావు, తదితరులు

చోడవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మహాజన సభ వాయిదా నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఏపీ రైతు సంఘం, సీఐటీయూ నేతలు కర్రి అప్పారావు, వి.వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గోవాడ ఫ్యాక్టరీ మహాజన సభ నిర్వహించి రైతులు, కార్మికుల సమస్యలపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోవలసిన ప్రభుత్వం, యాజమాన్యం.. ఫ్యాక్టరీ మహాజన సభ వాయిదా వేస్తున్నట్టు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. గోవాడ ... మిగతా 8వ పేజీలో

చక్కని వసతి సమకూరేలా..

బీసీ వసతి గృహాల్లో సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి

- » సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ యోచన
- » పనులను గుర్తించిన అధికారులు
- » కలెక్టర్‌కు చేరిన ప్రతిపాదనలు

నర్సీపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వెనుక బడిన తరగతుల వసతి గృహాలకు మంచి రోజులు రానున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ హాస్టళ్ల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ విజయకృష్ణన్ సీఎస్ఆర్ నిధులతో వసతి గృహాలను అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సమగ్ర శిక్ష, విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు బీసీ వసతి గృహాలను సందర్శించి చేపట్టాల్సిన పనులను గుర్తించారు.

జిల్లాలో 37 బీసీ ప్రీ మెట్రిక్ వసతి గృహాలు, 12 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయి. ప్రీ మెట్రిక్ వసతి గృహాల్లో 4,226 మంది విద్యార్థులు, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో 1,262 మంది కళాశాల విద్యార్థులు చదువుతున్నారు. వీటిలో 29 వసతి గృహాలకు మరమ్మతులు చేయించడానికి రూ.6.66 కోట్లతో అంచనాలు తయారు చేసి జిల్లా బీసీ సంక్షేమ అధికారికి అందజేశారు. గుర్తించిన పనుల్లో మరుగుదొడ్లు, శ్లాబుల లీకేజీలు, తలుపులు, కిటికీల రెక్కలు అమర్చడం, ఎలక్ట్రికల్ పనులు ఉన్నాయి. భవనాలకు రంగులు వేయించడం వంటి ... మిగతా 8వ పేజీలో


నర్సీపట్నం బీసీ బాలుర వసతి గృహంలో పనులు గుర్తిస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది

రిజిస్ట్రేషన్ల ఆదాయం భేష్

ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు వరకు లక్ష్యం రూ.160.39 కోట్లు, ఆదాయం రూ.171.65 కోట్లు

- » గత మూడు నెలల్లో ఆదాయం గణనీయంగా వృద్ధి


అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి) స్థిరాస్తులు, భూముల రిజిస్ట్రేషన్లు జోరందుకున్నాయి. గత ఏడాదితో పోలిస్తే నక్కపల్లి, ఎలమంచిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌ల శాఖ ఆదాయం గణనీయంగా పెరిగింది. ప్రభు త్వం ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో రూ.319 కోట్ల ఆదాయంగా లక్ష్యాన్ని నిర్దేశిం చింది. దీని ప్రకారం సెప్టెంబరు 30 వరకు నిర్దేశించిన లక్ష్యం 160.39 కోట్లు కాగా, రూ.171.65 కోట్ల ఆదాయం వచ్చింది. అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు మిగిలిన 9 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ సగటున రోజుకు 40 నుంచి 60 వరకు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు అవు తున్నాయి. రిజిస్ట్రేషన్లు పెరగడానికి ప్రధాన కారణం ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి అమలులోకి వచ్చిన మార్కెట్ విలువ హేతుబద్ధీకరణేనని పలువురు అంటున్నారు.

జిల్లాలో 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో గత మూడు నెలల ఆదాయ వివరాలు

కార్యాలయం	లక్ష్యం (రూ.కోట్లలో)	వచ్చిన ఆదాయం (రూ.కోట్లలో)
అనకాపల్లి	17.84	15.14
చోడవరం	3.61	4.96
కె.కోటపాడు	2.25	2.9
కోటవురట్ల	3.54	3.38
లంకెలపాలెం	12.66	13.73
మాడుగుల	1.57	1.56
నక్కపల్లి	7.53	8.75
నర్సీపట్నం	5.64	7.57
సబ్బవరం	8.25	9.87
ఎలమంచిలి	10.01	10.06
మొత్తం	72.9	77.92

గత మూడు నెలల్లో ఆదాయం పెరుగుదల

జిల్లాలో సెప్టెంబరు నెలాఖరు నాటికి మూడు నెలలకు గాను రూ.78.17 కోట్ల ఆదాయం వచ్చింది. అంటే ఈ మూడు నెలల్లో ... మిగతా 8వ పేజీలో

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి

» ఎంపీ సీఎం రమేష్ » మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డును అందరం సమష్టిగా అభివృద్ధి చేసేందుకు


పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న సెక్రటరీ శకుంతల

చర్యలు తీసుకుంటామని ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. మార్కెట్ యార్డులో శనివారం అనకాపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మార్కెట్ యార్డులో రైతు బజారు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో రూ.87 వేల కోట్లతో ఐటీ పరిశ్రమ రాబోతుందన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ సమష్టి కృషితో మార్కెట్‌కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ఈ యార్డు ఆవరణలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కుతాయని, అందుకు ఉదాహరణ పచ్చికూర రాము అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యదర్శి శకుంతల పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు చైర్మన్ చాంబర్‌లో రాము బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్లు మళ్ల సురేంద్ర, బత్తుల తాతయ్యబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రాంకీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, టీడీపీ నాయకులు దాడి రత్నాకర్, గొంతిన శ్రీను, బొలిశెట్టి శ్రీను, మాదంశెట్టి నీలబాబు, కర్రి బాబి, తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గం

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పచ్చికూర రాము, వైస్ చైర్మన్‌గా కర్రి వెంకట సత్యనారాయణ, సభ్యులుగా సూరిశెట్టి రాముడు, కోట్ని లక్ష్మి, భర్నికాన రమణ బాబు, కన్నూరు సరోజిని, సిరసపల్లి షణ్ముఖరాజు, నైనంశెట్టి వరలక్ష్మి, గోవాడ రాజు, మజ్జి రాజ్యలక్ష్మి, గంగుపాం వెంకటలక్ష్మి, సర్లంపూడి గుణవతి, మల్ల అమ్మాజీ, ఆళ్ల మహాలక్ష్మినాయుడు, కాండ్రేగుల జగ్గారావులచే కార్యదర్శి శకుంతల ప్రమాణ స్వీకారం చేయించారు.

సేవకు ప్రతిరూపం ఆర్ఎస్ఎస్

» శత జయంత్యుత్సవంలో ఎంపీ సీఎం రమేష్, బ్రాండెక్స్ భారత భాగస్వామి దొరస్వామి

కశింకోట, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అంటేనే సేవకు ప్రతిరూపమని అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు సీఎం రమేష్, బ్రాండెక్స్ భారత భాగస్వామి పి.సి.దొరస్వామి అన్నారు. ఇక్కడి అరబిందో కల్యాణ మండపం ప్రాంగణంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఎస్ శతజయంత్యుత్సవంలో ముఖ్య అతిథులుగా మాట్లాడారు. స్వాతంత్య్రం అనంతరం ఆర్ఎస్ఎస్ ఒక ప్రభావవంతమైన హిందూ జాతీయవాద సంస్థగా ఎదిగిందన్నారు. సైద్ధాంతిక విశ్వాసాలను వ్యాప్తి చేయడానికి ఎన్నో పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లను స్థాపించి తద్వారా అనుబంధ సంస్థలకు దారి తీసినట్టు చెప్పారు. దేశంలో లక్షా 60వేల ప్రాజెక్టులు సంఘ్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. అనంతరం అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నిర్వాహకులు అయినాల అప్పారావు, శిష్టి గోపి, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


వేడుకల్లో మాట్లాడుతున్న ఎంపీ సీఎం రమేశ్, చిత్రంలో దొరస్వామి

బాలికలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

కొత్తూరు, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ బాలికల దినోత్సవాన్ని శనివారం స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.జయబాబు మాట్లాడుతూ బాలికలను అన్నిరంగాల్లో తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ సామ్రాజ్యం మాట్లాడుతూ బాలికలపై ఉన్న వివక్షను ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఎదుర్కొని ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్‌కుమార్, సూపరింటెండెంట్ పెంటకోట అనురాధ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జయబాబు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ వీసీ మురళీకృష్ణ

‘విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా బోధన’

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే విధంగా బోధనా పద్ధతులను అనుసరించాలని జేఎన్‌టీయూకే మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య కేవీఎస్‌జీ మురళీకృష్ణ సూచించారు. ఇక్కడి డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఏర్పాటైన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో ముఖ్య అతిథిగా మాట్లాడారు. పరిశోధనలతో పాటు సమాజానికి ఉపయోగపడేలా సాంకేతిక పరమైన పరిష్కారాల దిశగా అడుగులు వేయాలన్నారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ అధ్యాపకుల నిరంతర అభ్యాసం ద్వారానే విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, వీపీ ఫణిబాబు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

తల్లి, ఇద్దరు పిల్లలు అదృశ్యం

ఎలమంచిలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి రామ్‌నగర్‌కు చెందిన తల్లి, ఇద్దరు పిల్లల అదృశ్యంపై ఫిర్యాదు అందిందని పట్టణ ఎస్ఐ సావిత్రి శనివారం తెలిపారు. దీనికి సంబంధించి ఆమె తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఎలమంచిలి రామ్‌నగర్‌కు చెందిన భూలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఈ నెల 9వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఆమె భర్త రాము డ్యూటీ నుంచి ఇంటికి వచ్చే సరికి వాళ్లు కనిపించలేదు. బంధువులు, స్నేహితులను వారి గురించి వాకబు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో అతను శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కె.కోటపాడు
రోడ్డులో గుంతలు పూడ్చివేత

సబ్బవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పినగాడి- కె.కోటపాడు మార్గంలో గల మలునాయుపాలెం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై గోతులు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీనిపై ఇటీవల ‘రహదారి దుర్లభం’ శీర్షికతో ‘ఆంధ్రజ్యోతి’ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. సర్పంచ్ బోను దేముడమ్మ వెంటనే స్పందించారు. సొంత నిధులతో తన భర్త దేముడు పర్యవేక్షణలో ప్రధాన రహదారిపైకి వరద నీరు రాకుండా శనివారం రోడ్డు పక్కన కాలువ తవ్వించారు. అదే విధంగా రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలను పూడ్చివేయించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని అంతా కోరుతున్నారు.

నేడు లంకెలపాలెంలో హన్‌మాన్ శోభాయాత్ర

లంకెలపాలెం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : హన్‌మాన్ శోభాయాత్రను ఆదివారం లంకెలపాలెంలో నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధి మడక రమేశ్‌నాయుడు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ఇక్కడి హనుమాన్ ఆలయం వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభిస్తామన్నారు. ఆలయం నుంచి గొన్నావానిపాలెం, ఇ-మర్రిపాలెం, ఫార్మాసిటీ పునరావాస కాలనీ, వినాయకనగర్, శ్రీరామ్‌నగర్ కాలనీ, మంత్రిపాలెం, పెదముషిడివాడ, మడకపాలెం, మారేడిపూడి, సాలాపువానిపాలెం, తాడి గ్రామాల మీదుగా తిరిగి లంకెలపాలెం చేరుకుంటుందని వివరించారు. భక్తులంతా ఈ యాత్రలో పాల్గొనాల్సిందిగా కోరారు.

పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ప్రారంభం

సబ్బవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని శనివారం ఇక్కడి మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేశారు. ఎంపీడీవో పి.పద్మజ పలువురు అధికారులు, రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని తెలుగులో అనువాదించి వివరించారు. ఈ పథకం ప్రాధాన్యత, ఉద్దేశ్యం ప్రధాని మాటల ద్వారా అంతా తెలుసుకున్నారు. ఇన్‌చార్జి ఏవో పీవీ పంతులు, మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, ఏఈవో బాలరాజు పాల్గొన్నారు.

కుంచావారి గౌరమ్మ నిలుపు మహోత్సవం



గౌరీ పరమేశ్వరులను ఊరేగిస్తున్న కమిటీ ప్రతినిధులు, భక్తులు

- ఘనంగా వేడుకలు ఆరంభం
- తొలుత విశేష పూజలు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల సందడి ఆరంభమైంది. ఇందులో భాగంగా మెయిన్ రోడ్డు లోని చిన నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద గౌరీ పరమేశ్వరుల గుడిలో శనివారం రాత్రి ఆది దంపతుల నిలుపు మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రఘురాం లేఅవుట్ వద్ద వరి దుబ్బుకు కమిటీ ప్రతినిధులు ప్రత్యేక పూజలు జరిపి, విగ్రహాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి కుంచా వారి కుటుంబ సభ్యులు తొలిపూజ చేశారు. ముందుగా గౌరీపరమేశ్వరులను పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కుంచావారి కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలపై 'కొణతాల' వినతుల స్వీకరణ



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొణతాల

కొత్తూరు, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశించారు. పట్టణంలోని రింగురోడ్డులో గల జనసేన పార్టీ కార్యాలయంలో శనివా రం ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు విచ్చేసి సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరితో కొణతాల స్వయంగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

దివ్యాంగుల సమస్యలపై ఎంపీ సీఎం రమేశ్‌కు వినతి

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల సమస్యలను విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పాత్రపల్లి వీరుయాదవ్ ఎంపీ సీఎం రమేశ్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ మేరకు శనివారం ఇక్కడ ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో గడిచిన మూడేళ్లలో దివ్యాంగులకు పరికరాల గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఎంపీ నిధులతో గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేసి అర్హులైన వారికి ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, చెవిటి మిషన్లు వంటి పరికరాలు అందజేయాలని కోరారు. రైల్వే పాస్‌ల ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి సదరం సర్టిఫికెట్, యూడీఐడీ కార్డుల ఆధారంగా పాసులు ఇవ్వాలన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : బుద్ద

అనకాపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. శనివారం ఇక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విభజన చట్టంలో విశాఖకు రైల్వే జోన్ మంజూరైనప్పటికీ గత వైసీపీ పాలకులు భూమి కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్థలాన్ని కేటాయించినట్టు చెప్పారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో గూగుల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు మంత్రి నారా లోకేశ్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ, బల్క్ డ్రగ్ పార్కు, గ్రీన్ ఎనర్జీ హైడ్రోజన్ ప్రాజెక్టుల రాకతో పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వెంకటరావు, సూరిబాబు, రమణమూర్తి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం తయారీదారులపై పీడీ యాక్టుకు డిమాండ్

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : కల్తీ మద్యం తయారీదారులపై పీడీ యాక్టు అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రా దేముడు పేర్కొన్నారు. ఇక్కడి సీఐటీయూ కార్యాలయంలో శనివారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. రిటైర్డు జడ్జితో కల్తీ మద్యం తయారీపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. బెల్టు షాపులను తొలగించడంతో పాటు వృత్తిదారులకు ఆదరణ పథకం అమలు చేయాలని కోరారు. సంఘ అధ్యక్షుడు బత్తిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గండిపోయిన రాము, కె.ఈశ్వరరావు, కర్రి అప్పలరాజు, దొడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే 'పీలా'ను కలిసిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : గవరపాలెంలో గల టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్రలను శనివారం ఇక్కడి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. పరిష్కారానికి తమ వంతు కృషి చేయాల్సిందిగా కోరారు.

పబ్లిక్ నోటీస్

నా క్లయింటు ఆదారి హేమలత, W/o. రాజేశ్వరరావు, R/o. పాత వీధి, యలమంచిలి, అనకాపల్లి జిల్లా. ఆమె తాలూకు రిజిష్టర్ సేల్‌డీడ్ నెం.2421/2018 (లింక్ డాక్యుమెంట్) భీసెట్టి లక్ష్మణరావు పేరున డాక్యుమెంట్ యలమంచిలి R.T.C. కాంప్లెక్స్ వద్ద పోయినది. ఈ మేరకు యలమంచిలి స్టేషన్ హౌస్ అధికారి వారికి నెం., MLD012500564392, date: 15-09-2025 ఫిర్యాదు చేయగా సోదా, వగైరా అన్ని ప్రయత్నాలు జరిగించి తుదకు దొరకలేదని తెలియజేసినారు. పైన పేర్కొనబడిన పరిస్థితుల దృష్ట్యా సదరు పత్రం దొరికినచో, దిగువ పేర్కొన్న చిరునామాకు తెలియజేయగలరని నా క్లయింటు వినమ్రంగా ప్రజలను అభ్యర్థిస్తున్నారు.

ఎస్.సుబ్రహ్మణ్యం, B.Sc., B.L. న్యాయవాది
కోర్టుపేట, యలమంచిలి– 531055
అనకాపల్లి జిల్లా. సెల్ : 9705144641

ప్రజా సమస్యలపై రాహుల్ రాజీలేని పోరాటం

▸▸ 'ఓట్ చోర్' పేరిట సంతకాల సేకరణలో కాంగ్రెస్ నాయకులు


సంతకాల సేకరణ చేపడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎలమంచిలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో కాంగ్రెస్ నాయకులు 'ఓట్ చోర్' పేరిట శనివారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తనకాల అనంతరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాలరాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ప్రజలంతా గద్దె దించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని మత ప్రాతిపదికన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విభజిస్తుందని ఆరోపించారు. రైతాంగం కుదేలవుతున్నా పట్టించుకోకుండా కార్పొరేట్ సేవలో తరిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రజల మధ్యనే ఉంటూ సమస్యలపై పోరాటాన్ని సాగిస్తున్నట్టు చెప్పారు. దేశంలో సమస్యలన్నింటికీ పరిష్కారం లభించాలంటే కాంగ్రెస్‌కు పట్టం కట్టడమే ఏకైక మార్గంగా పేర్కొన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డి రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రావి రామసత్యం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంవీఆర్ రాహుల్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంతు రమణ, రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు పి.ఆదిమూర్తి, నాయకులు పెదపూడి రాము, బుద్ద మహేష్, కాండ్రేగుల లక్ష్మణరావు, కె.సంజీవ్, నాగమంత్రి సాయి తదితరులు పాల్గొన్నారు.

సేవకు ప్రతిరూపం ఆర్‌ఎస్‌ఎస్

▸▸ శత జయంత్యుత్సవంలో ఎంపీ సీఎం రమేష్, బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి


వేడుకల్లో మాట్లాడుతున్న ఎంపీ సీఎం రమేష్, చిత్రంలో దొరస్వామి తదితరులు

కశింకోట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) అంటేనే సేవకు ప్రతిరూపమని అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు సీఎం రమేష్, బ్రాండిక్స్ భారత భాగస్వామి పి.సి.దొరస్వామి అన్నారు. ఇక్కడి అరబిందో కల్యాణ మండపం ప్రాంగణంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన ఆర్‌ఎస్‌ఎస్ శతజయంత్యుత్సవంలో ముఖ్య అతిథులుగా మాట్లాడారు. స్వాతంత్ర్యం అనంతరం ఆర్‌ఎస్‌ఎస్ ఒక ప్రభావవంతమైన హిందూ జాతీయవాద సంస్థగా ఎదిగిందన్నారు. సైద్ధాంతిక విశ్వాసాలను వ్యాప్తి చేయడానికి ఎన్నో పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్‌లను స్థాపించి తద్వారా అనుబంధ సంస్థలకు దారి తీసినట్టు చెప్పారు. దేశంలో లక్షా 60వేల ప్రాజెక్టులు సంఘ్ ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. అనంతరం అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నిర్వాహకులు అయినాల అప్పారావు, శిష్టి గోపి, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

అచ్యుతాపురం రూరల్, అక్టోబరు 11, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండకర్ల అందలాపల్లిలో బాలాజీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పేదలకు నిత్యావసర సరకులు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడకు చెందిన ట్రస్టు చైర్మన్ గునిపే బాలాజీ పి.హేమలత, కొల్లి జోసెఫ్, పెయ్యిల అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో అన్నివర్గాలకు మేలు

▸▸ పేదల్లో కొనుగోలు శక్తి పెరుగుదల ▸▸ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ▸▸ ధరలు తగ్గడంతో ఎలక్ట్రానిక్ వస్తువుల ప్రదర్శన


హరిపాలెంలో ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ సంస్కరణలతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని గురవప్ప కల్యాణ మండపంలో 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ పరికరాల ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. జీఎస్టీలో చేపట్టిన మార్పు కారణంగా పలు రకాల వస్తువుల ధరలు బాగా తగ్గాయన్నారు. దీనివల్ల పేదల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో పాలన సాగిస్తున్నట్టు చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు కూడా అదే తరహాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. అనంతరం జీఎస్టీ సంస్కరణలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు, కూటమి నాయకులు బొద్దపు శ్రీను, ఊటకూటి రమేష్ నాయుడు, కొరారు శ్రీను, కరణం రవి, మోటూరు గోపి, వి.చిట్టిబాబు తదితరులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

హరిపాలెంలో...

అచ్యుతాపురం రూరల్ : కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన జీఎస్టీ విధానం వలన వ్యవసాయ పరికరాల ధరలు తగ్గాయని, రైతులు కొనుగోలు చేసి వ్యవసాయ ఉత్పత్తిని పెంచుకోవాలని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని హరిపాలెంలో భాగవతుల చారిటబుల్ ట్రస్టు (బీసీటీ) ఆధ్వర్యంలో శనివారం సూపర్ జీఎస్‌టీ- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు ఏర్పాటైంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ధన ధ్యాన్య కృషి యోజన, పప్పు ధాన్యాల స్వయం సమృద్ధి మిషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పథకాల గురించి వివరించారు. బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కుర్రా శైలజ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి రూ.42 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోదీ అంకితం చేశారన్నారు. అనంతరం ప్రధాని లైవ్ కార్యక్రమాన్ని అంతా వీక్షించగా, కేవీకే భూసార శాస్త్రవేత్త బుర్ల శ్రీహరిరావు తెలుగులో అనువదించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ రాజ్లి, యాంత్రీకరణ శాస్త్రవేత్త శ్రీకాంత్ గౌడ, ఉద్యాన శాస్త్రవేత్త శివ, సహాయకులు సుధాకర్, వాసు, పవన్, హేమంత్‌లతో పాటు హరిపాలెం గ్రామ పెద్దలు మారిశెట్టి సూర్యనారాయణ, శరగడం జ్యోతి ప్రసాద్, కాండ్రేగుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మునగపాకలో సాంస్కృతిక కార్యక్రమాలు

మునగపాక, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ యువజన సాంస్కృతిక సంస్థ, గ్రామీణ యువజన మందిరం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మునగపాక గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందుకు అనుగుణంగా నందీశ్వర ప్రాంగణం, తులసీ కళావేదికను తీర్చిదిద్దారు. ఆర్‌ఈసీఎస్ మాజీ చైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా టీడీపీ పూర్వపు అధ్యక్షుడు పెంటకోట జనరాజదాస్ జయంతిని పురస్కరించుకొని ఎంతో మంది తెలుగు హీరోలకు నటన నేర్పి తీర్చిదిద్దిన లంకా సత్యానంద్‌ను సన్మానించనున్నారు. అనంతరం సంస్కార భారతి ఆంధ్రప్రదేశ్, సీబీఆర్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ సంయుక్త సౌజన్యంతో 'జయహో ఛత్రపతి శివాజీ మహరాజ్' నాటికను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమాలను అంతా విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

నేడు టైలర్ల సొసైటీ సమావేశం

ఎలమంచిలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఆదివారం ఉదయం టైలర్ల సొసైటీ సభ్యుల సమావేశం జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సొసైటీ ఎలమంచిలి అధ్యక్షుడు వియ్యపు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టైలర్స్ అభివృద్ధి కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, న్యూ నవ్యాంధ్ర రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అతికినశెట్టి సత్యనారాయణలు హాజరుకానున్నారని వివరించారు. దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్న నేపథ్యంలో టైలర్లంతా పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

చెర్లోపాలెం శివారులో కలుషిత నీరు

▸▸ కుళాయిల ద్వారా వస్తున్నట్టు గవర వీధివాసులు ఆవేదన

▸▸ పంచాయతీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం


చెర్లోపాలెం శివారు గవరవీధిలో వృథాగా పోతున్న తాగునీరు

మునగపాక, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెర్లోపాలెం గ్రామ శివారు గవర వీధిలో కుళాయిల ద్వారా కలుషిత నీరు వస్తోందని నివాసితులు వాపోతున్నారు. ఇక్కడున్న కుళాయిల వద్ద మురుగు చేరడం, ఎగువ ప్రాంతం నుంచి నీరు వచ్చి తిష్ట వస్తుండడంతో ఈ సమస్య ఏర్పడుతున్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కలుషిత నీరు తాగుతుండడం వల్ల ఇటీవల కాలంలో జ్వరాలు, ఒళ్లునొప్పులు తదితర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. అంతేకాకుండా కుళాయిలకు సరైన ట్యాప్‌లు లేకపోవడం వల్ల నిత్యం నీరు వృథాగా పోతుందన్నారు. అయినప్పటికీ పంచాయతీ దృష్టి సారించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాల్సిందిగా అంతా కోరుతున్నారు.

తల్లి, ఇద్దరు పిల్లలు అదృశ్యం

ఎలమంచిలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి రామ్‌నగర్‌కు చెందిన తల్లి, ఇద్దరు పిల్లల అదృశ్యంపై ఫిర్యాదు అందిందని పట్టణ ఎస్‌ఐ సావిత్రి శనివారం తెలిపారు. దీనికి సంబంధించి ఆమె తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఎలమంచిలి రామ్‌నగర్‌కు చెందిన భూలక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఈ నెల 9వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఆమె భర్త మరిసా రాము డ్యూటీ నుంచి ఇంటికి వచ్చే సరికి వాళ్లు కనిపించలేదు. బంధువులు, స్నేహితులను వారి గురించి వాకబు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో అతను శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మునగపాకలో తోడపెద్దుకు దశదిన కార్యక్రమం


నందీశ్వరుడ్ని దర్శించుకుంటున్న భక్తులు

మునగపాక, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం మునగపాకలో గత నెల 30వ తేదీన కాలం తీరిన జగ్గప్పగారి తోడపెద్దుకు శనివారం దశదిన కార్యక్రమానిన నిర్వహించారు. ఉదయం నుంచి పానువు వద్ద పూజలు నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపట్టారు. నందీశ్వరుడికి పూజలు చేపట్టిన అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు బొడ్డేడ ప్రసాద్, పెంటకోట సత్యనారాయణ, జగ్గారావు, అప్పన్న, సేవగరిడీ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలపై వినతి

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల సమస్యలను విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పాత్రపల్లి వీరుయాదవ్ ఎంపీ సీఎం రమేశ్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ మేరకు శనివారం ఇక్కడ ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో గడిచిన మూడేళ్లలో దివ్యాంగులకు పరికరాల గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఎంపీ నిధులతో గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేసి అర్హులైన వారికి ట్రై సైకిళ్లు, వీల్‌చైర్లు, చెవిటి మిషన్లు వంటి పరికరాలు అందజేయాలని కోరారు. అలాగే, రైల్వే పాస్‌ల ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి సదరం సర్టిఫికెట్, యూడీఐడీ కార్డుల ఆధారంగా రైల్వే పాసులను మంజూరు చేయాలని, దివ్యాంగులకు కొన్ని రైళ్లకు మాత్రమే రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్ని రైళ్లల్లో ఈ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు చేసుకోవాలి: ఏవో


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో ఉమాప్రసాద్

నక్కపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలు పొందేందుకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని ఏవో ఉమా ప్రసాద్ సూచించారు. శనివారం మండలంలోని కాగిత గ్రామంలో వరి, ఉద్యాన పంటలను ఏవో, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పరిశీలించారు. అక్టోబరు 25లోగా రైతులంతా ఈ పంట నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సాగు చేసిన పంట వివరాలను డిజిటల్‌గా నమోదు చేస్తుందని, ప్రభుత్వ పథకాల అమలులో ఇది కీలకంగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్, సాయి కుమారి , ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కాలనీలో పునాది రాయి



పెదబోదిగల్లం సమీపాన శంకుస్థాపన చేస్తున్న లబ్ధిదారులు

నక్కపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదబోదిగల్లంగ్రామంలో విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా భూములిచ్చిన పలువురు నిర్వాసితులకు మండల పరిధి పెదబోదిగల్లం సమీపాన పునరావాస కాలనీకి స్థలాలు ఇచ్చారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి కేటాయించిన రూ.8.98 లక్షలు సరిపోవంటూ నిర్వాసిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. పెదబోదిగల్లం సమీపంలో ఒక్కొక్కరికీ ఐదు సెంట్ల చొప్పున మొత్తం 745 మందికి ప్లాట్లను లాటరీ పద్ధతిలో కేటాయించారు. ఈ పరిస్థితుల్లో మండలంలోని డీఎల్ పురానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులు పునరావాస కాలనీలో ఇళ్ల నిర్మాణానికి శనివారం పునాదిరాయి వేశారు. ఆర్డీవో వీవీ రమణ, తహశీల్దార్ నర్సింహమూర్తి, నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టీడీపీ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు,జడ్పీటీసీ మాజీ సభ్యుడు కురందాసు నూకరాజు, పెదబోదిగల్లం సర్పంచ్ షేక్ మున్నీషాబేగం తదితరులు పాల్గొన్నారు.


నీట మునిగిన వరి చేలు


ఆవ డ్యాము గేట్లు వద్ద తూటికాడ

ఆవ ప్రాంతంలో నీట మునుగుతున్న వరి చేలు

▸▸ డ్యామ్‌కు అడ్డంకిగా తూటికాడ

▸▸ గేట్లు తెరిచినా కిందుకు వెళ్ళని నీరు

▸▸ ఏటా ముంపు సమస్య.. పరిష్కార చర్యలు శూన్యం


గేట్లు వద్ద తూటికాడ, పూడికలు తొలగిస్తున్న రైతులు (ఫైల్‌ఫొటో)

పాయకరావుపేట రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంటపల్లి ఆవ ప్రాంతంలో సుమారు 100 నుంచి 150 ఎకరాల మేర వరి చేలు ముంపునకు గురవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఎగువన ఉద్దండపురం తదితర ప్రాంతాల నుంచి వస్తున్న వరదకు పొలాలు నీట మునుగుతున్నాయి. ఆవ నుంచి నీరు కిందకి వెళ్లేందుకు గేట్లు తెరిచినా డ్యాము గేట్లు వద్ద తూటికాడ, తుప్పలు నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్నాయి. దీంతో నీరంతా పొలాలపైకి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తునారు. ఫలితంగా ఆయకట్టు పరిధిలో వరి చేనులు నీట మునుగుతున్నా సాగునీటి శాఖాధికారులు గానీ, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. వరి చేలు నీట మునుగుతుండడంతో గుంటపల్లి గ్రామానికి చెందిన రైతులు ఇటీవల శ్రమదానంతో తూటికాడను తొలగించారు. ఏటా వర్షాలకు ఈ ప్రాంతంలో వరి పంట నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆవ దిగువన గోపాలపట్నం, పెంటకోట, గునుపూడి, బంగారయ్యపేట తదితర గ్రామాలకు చెందిన పంట పొలాలకు నీరు చేరుతుంది. అయితే, ఆవలో నీరు ఎక్కువగా ఉంటే గుంటపల్లి, ఒడ్డిమెట్ట, నామవరం తదితర ప్రాంతాలకు చెందిన పొలాలు నీట మునిగే దుస్థితి నెలకొంది. కిందకి నీరు వదిలితే తాము నష్టపోతామని దిగువ ఆయకట్టు రైతులు నీటిని వదిలేందుకు ఒప్పుకోవడంలేదు. దీంతో ప్రతీ ఏటా ఆవ ప్రాంతంలో ఇది పెద్ద సమస్యగా మారుతోంది. ఖరీఫ్‌లో ఆవ ప్రాంతంలో తమ జిరాయితీ పంట పొలాలు నీట మునిగి పోతున్నాయని రైతులు చెబుతున్నారు. అధికారులు, నాయకులు దీనికి పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఆవలో పూడికను తొలగించి నీరు తొలగిస్తే రైతులు నష్టపోయే పరిస్థితి ఉండదని, ఆదిశగా చర్యలు ఉండడంలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ముంపు పెరుగుతుందని రైతులు వాపోతున్నారు.

రూ.లక్ష విలువ చేసే కలప స్వాధీనం


స్వాధీనం చేసుకున్న అకేషియా కలప


నర్సీపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న రూ.లక్ష విలువ చేసే అకేషియా కలపను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం రేంజ్ అధికారి కేవీ రాజేశ్వరరావుకి ముందుగా అందిన సమచారంతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. కోటవురట్ల మండలం లింగాపురం వద్ద సెక్షన్ అధికారి వివేకానంద, గార్డు రాజుబాబు దాడులు చేసి వాహనంతో సహా కలపను స్వాధీనం చేసుకొని నర్సీపట్నం డిపోకి తరలించారు. అనుమతులు లేకుండా తరలిస్తున్న 152 అకేసియా కలప విలువకట్టగా రూ.1,05,918వచ్చిందని అధికారులు చెప్పారు. కేసు నమోదు చేసి అపరాధ రుసుం విధిస్తామని రేంజర్ రాజేశ్వరరావు తెలిపారు.

బీసీవై అధినేత పర్యటనకు అనుమతులు లేవు: ఎస్‌ఐ


పర్యటన అనుమతులు తిరస్కరించినట్టు చెబుతున్న ఎస్‌ఐ సన్నిబాబు

నక్కపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):రాజయ్యపేటలో ఈ నెల 12వతేదీన బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాల్గొనేందుకు బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్‌కు అనుమతుల్లేవని స్థానిక ఎస్‌ఐ సన్నిబాబు చెప్పారు. ఈ మేరకు శనివారం రాజయ్యపేటలో బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న నిరసన శిబిరాన్ని సందర్శించిన ఈ విషయాన్ని ప్రకటించారు. రామచంద్రయాదవ్ పర్యటించిన చోట్ల ఉద్రిక్తపరిస్థితులు నెలకొంటున్న దృష్ట్యా ఆయన రాజయ్యపేట సందర్శనకు ఎస్పీ పర్మిషన్ ఇవ్వలేదని చెప్పారు. ఈ విషయాన్ని తాము రామచంద్రయాదవ్‌కు, ఆయన వ్యక్తిగత సెక్రటరీలకు కూడా తెలియజేశామని ఎస్‌ఐ స్పష్టంచేశారు.

ఘనంగా 'గుడివాడ' జయంతి


గురునాధరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చిక్కాల

పాయకరావుపేట రూరల్, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంటకోట గ్రామంలో శనివారం దివంగత మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు 70వ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు గురునాధరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురునాధరావు మంత్రిగా జిల్లా అభివృద్ధికి కృషి చేశారన్నారు. పేదల సంక్షేమానికి విశేష సేవలందించారన్నారు. ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చేపల తాతాజీ, ప్రసాద్, గేదెల చిన అప్పలరాజు, తాతబాబు, మైలి రాంబాబు, చేపల నాగేశ్వరరావు, బొంది గోపి, తదితరులు పాల్గొన్నారు.

పీఎం ధన్-ధాన్య కృషి యోజన ద్వారా రైతుల ఆదాయం మెరుగు

▸▸ తాండవ వ్యాలీ రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో సత్యనారాయణ


మాట్లాడుతున్న సత్యనారాయణ

పాయకరావుపేట రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి ధన్--ధాన్య కృషి యోజన పథకం ద్వారా రైతులు ఆదాయాన్ని మెరుగుపరుచుకోవచ్చని తాండవ వ్యాలీ రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో జి. సత్యనారాయణ అన్నారు. మండలంలోని సీతారాంపురంలో శనివారం తాండవ వ్యాలీ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ధన ధాన్య కృషి యోజన పథకంపై టీవీ ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెరుగైన నీటి పారుదల, మెరుగైన ఉత్పతుల నిల్వ, రుణ లభ్యత, స్థిరత్వాన్ని పెంచడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ పథకం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అలాగే, పాడి పరిశ్రమ, మత్స్య సంపద వంటి అనుబంధ రంగాలను అభివృద్ధి చేసి స్థానికంగా జీవనోపాధిని సృష్టిస్తారన్నారు. వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం, పంటకోత అనంతరం మౌలిక సదుపాయాలు, అభివృద్ధి, నీటి పారుదల సౌకర్యాల మెరుగు, రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణ సామర్థ్యం తదితర అంశాలను ప్రోత్సహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పక్కుర్తి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు ఉరుకుట్ల వెంకటరమణ, ఎఫ్‌పీవో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పరవాడ, సబ్బవరం వార్తలు...

ముళ్ల పొదలతో భయం.. భయం..

వాడచీపురుపల్లికి వెళ్లే రహదారిలో అవస్థలు



రహదారి ఆనుకొని ఉన్న ముళ్ల పొదలు

పరవాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలపాక నుంచి ఉప్పుగల్లేరు, దళాయిపాలెం మీదుగా వాడచీపురుపల్లికి వెళ్లే రహదారి ముళ్ల పొదలతో దర్శనమిస్తుంది. ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగిపోవడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి దళాయిపాలెం, కలపాక, హిందూజా పవర్ ప్లాంట్‌కు వెళ్లే వాహనాలతో రద్దీగా ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ముఖ్యంగా రహదారిలోని పలు మలుపుల వద్ద ముళ్లపొదలు రహదారికి సగం ఆవరించి ఉండడంతో వాహనాలు తప్పించే క్రమంలో రహదారి అంచులు దిగాల్సి వస్తుంది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనాలు బోల్తాపడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి ముళ్లపొదలను తొలగించాలని కోరుతున్నారు.

కె.కోటపాడు రోడ్డులో గుంతలు పూడ్చివేత



మలునాయుడుపాలెం వద్ద గుంతలు పూడ్చుతున్న దృశ్యం

సబ్బవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పినగాడి-కె.కోటపాడు మార్గంలో గల మలునాయుపాలెం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై గోతులు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీనిపై ఇటీవల 'రహదారి దుర్లభం' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. సర్పంచ్ బోను దేముడమ్మ వెంటనే స్పందించారు. సొంత నిధులతో తన భర్త దేముడు పర్యవేక్షణలో ప్రధాన రహదారిపైకి వరద నీరు రాకుండా శనివారం రోడ్డు పక్కన కాలువ తవ్వించారు. అదే విధంగా రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలను పూడ్చివేయించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని అంతా కోరుతున్నారు.

నేడు హన్‌మాన్ శోభాయాత్ర

లంకెలపాలెం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : హన్‌మాన్ శోభాయాత్రను ఆదివారం లంకెలపాలెంలో నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధి మడక రమేశ్‌నాయుడు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ఇక్కడి హనుమాన్ ఆలయం వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభిస్తామన్నారు. ఆలయం నుంచి గొన్నావానిపాలెం, ఇ-మర్రిపాలెం, ఫార్మాసిటీ పునరావాస కాలనీ, వినాయకనగర్, శ్రీరామ్‌నగర్ కాలనీ, మంత్రిపాలెం, పెదముషిడివాడ, మడకపాలెం, మారేడిపూడి, సాలాపువానిపాలెం, తాడి గ్రామాల మీదుగా తిరిగి లంకెలపాలెం చేరుకుంటుందని వివరించారు. భక్తులంతా ఈ యాత్రలో పాల్గొనాల్సిందిగా కోరారు.

'పీఎం ధన్-ధాన్య కృషి యోజన' ప్రారంభం

సబ్బవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని శనివారం ఇక్కడి మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేశారు. ఎంపీడీవో పి.పద్మజ పలువురు అధికారులు, రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని తెలుగులో అనువదించి వివరించారు. ఈ పథకం ప్రాధాన్యత, ఉద్దేశ్యం ప్రధాని మాటల ద్వారా అంతా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏవో వీవీ పంతులు, మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, ఏఈవో బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణంలో ఉన్న కేజీబీవీ కళాశాల భవనం ఇదే..

చురుగ్గా కేజీబీవీ కాలేజీ భవన నిర్మాణం

మాకవరపాలెం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భీమబోయినపాలెం గ్రామంలో కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల భవన నిర్మాణం చురుగ్గా సాగుతోంది. సమగ్రశిక్షా ద్వారా రూ.168.02 లక్షలతో ఈ భవన నిర్మాణానికి ఈ ఏడాది ఏప్రిల్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రెండు అంతస్థుల భవనం శ్లాబు కూడా పూర్తయింది. ప్రసుత్తం ప్లాస్టరింగ్ పనులు చేపడుతున్నారు. వచ్చే ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఈ భవనం అందుబాటులో వస్తుందని అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతుండడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జనసేన పార్టీలో చేరికలు



యాదవులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇన్‌చార్జి రాజు

రోలుగుంట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కొత్తకోట గ్రామానికి చెందిన పలువురు యాదవులు జనసేన పార్టీ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు సమక్షంలో శనివారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక యాదవ సంఘం నాయకులు గొంప చంటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం గొంప వెంకటలక్ష్మి, బర్ల బాబుజీ, అయితి రాజు, ముకుకోటి కోటి మధు, మురుకోటి పవన్, గొంప నానాజీ, గొలగాని అప్పలరాజు, తురాల సత్యవతి, అయితి మాధవి జనసేన పార్టీలో చేరారు. పవన్ కల్యాణ్ నాయకత్వం, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చామని వారు తెలిపారు. యాదవు అభివృద్ధి, సంక్షేమానికి జనసేన కృషి చేస్తున్నదని పార్టీ ఇన్‌చార్జి రాజు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ దాసరి చినబ్బాయి, నాయకులు పి.నగేశ్, బి.చిరంజీవి పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ప్రాంగణం.. మురుగుమయం!

విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణం మురుగుతో నిండిపోయింది. వర్షాల నీరుతో పాటు డ్రైనేజీ నుంచి వచ్చే మురుగు కలిసి ఏకంగా రహదారిని మూసేసింది. దీంతో సబ్ స్టేషన్ లోపలకు వెళ్లడానికి సిబ్బందికి అవకాశం లేక తీవ్రమైన ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

రావికమతం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కింతలి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి సబ్ స్టేషన్ వరకు వెళ్లే రోడ్డు లోతట్టు ప్రాంతంలో ఉంది. దీంతో వర్షం కురిసినప్పుడు పారే నీటితో పాటు వేపాడవీధి డ్రైనేజీ నీరు ఎటూ పోయే మార్గం లేక ఈ రహదారిపైకి వచ్చేస్తున్నది. ఈ నీరు నిల్వ ఉండిపోయి మురుగు మయమవుతోంది. దీంతో సబ్ స్టేషన్ కార్యాలయానికి వచ్చిపోయే వినియోగదారులు, సిబ్బంది ఇబ్బందుకు పడుతున్నారు.

విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలోనే మురికి నీరు

రాకపోకలకు వినియోగదారులు, సిబ్బంది అగచాట్లు

ఈ సమస్య ఏడాది కాలంగా పరిష్కారం కాకపోవడం విశేషం. ఉన్నతాధికారులు వచ్చి చూసి వెళ్లడమే తప్పితే పరిష్కార మార్గం చూపడం లేదు. సమస్య సబ్ స్టేషన్‌ది కాబట్టి వారే చేసుకోవాలని పంచాయతీ వారు చెబుతున్నారు. ఈ విషయమై ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా సబ్ స్టేషన్‌కు వచ్చే మార్గం లోతుగా ఉండడంతో వర్షం నీటితో పాటు డ్రైనేజీ నీరు ఇక్కడే నిలిచిపోతున్నదని చెప్పారు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. క్వారీ బుగ్గ, మట్టితో కప్పి ఎత్తు చేయిస్తామని, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.



రావికమతం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిలిచిపోయిన మురుగు నీరు

సుందర భవనం.. నిరుపయోగం!

ఆరేళ్లు నిర్లక్ష్యంగా వదిలేసిన బాలికల వసతిగృహ భవనం

రూ.2 కోట్లతో నిర్మాణం.. పట్టించుకోని అధికార గణం

నాతవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నాతవరం మండలం డి.యర్రవరం గ్రామంలో బాలికల వసతిగృహ నూతన భవనం నిరుపయోగంగా ఉంది. 2017లో టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ వసతిగృహ భవనానికి రూ.2 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో రెండేళ్లలో భవనాన్ని పూర్తిచేయగా, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసింది. దీంతో రెండస్థుల వసతిగృహ భవనం ఆరేళ్లుగా నిరుపయోగంగా ఉండిపోయింది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ భవనం వినియోగంలోకి వస్తుందని అందరూ భావించారు. అందుకు అనుగుణంగానే బాలికల వసతిగృహ భవనాన్ని ప్రారంభించడానికి అధికారులు రెండు సార్లు సన్నాహాలు చేసినా ఫలితం లేకపోయింది. ఫలితంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి డి.యర్రవరం ఉన్నత పాఠశాలకు వచ్చి చదువుకునే బాలికలకు వసతి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ భవనాన్ని ప్రారంభించి తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఆరేళ్లుగా ప్రారంభానికి నోచుకోని భవనం ఇదే..

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

మాడుగుల-మోదమాంబ రోడ్డులో కిందకు వేలాడుతున్న వైనం

వైర్లపైనే ఏపుగా పెరిగిపోయిన పొదలు, చెట్ల కొమ్మలు

పట్టించుకోని అధికారులు.. ఆందోళనలో వాహన చోదకులు

మాడుగుల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మాడుగుల బస్టాండ్ నుంచి మోదమాంబ కాలనీకి వెళ్లే రహదారిలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా పరిణమించాయి. వైర్ల కిందకు ఉండడం.. వాటిపైనే చెట్ల కొమ్మలు, పొదలు ఏపుగా పెరిగిపోవడంతో అటుగా రాకపోకలు సాగించే వాహన చోదకులు, స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చిన్న గాలి వీచినా చెట్ల కొమ్మలు, పొదలు విద్యుత్ వైర్లపై ఒరిగేలా ఉన్నాయి. దీనికితోడు ఈ రోడ్డు మధ్యలోనే విద్యుత్ స్తంభం ఉంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు, ప్రయాణికులు, స్థానిక ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. కాగా, ఈ రహదారి మీదుగానే పాడేరు, అనకాపల్లి, విశాఖపట్నం బస్సు సర్వీసులను తిప్పే యోచనలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి విదుత్ స్తంభాన్ని వేరే చోటకు మార్చాలని, వైర్లను సరిచేయాలని, చెట్టు కొమ్మలు, పొదలు తొలగించాలి వారు కోరుతున్నారు.





కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లకు ఆనుకుని ఏపుగా పెరిగిన పొదలు, చెట్ల కొమ్మలు

రైతు సంక్షేమ పథకాలను వినియోగించుకోండి

అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ ఉప సంచాలకులు డాక్టర్ ముకుందరావు

చీడికాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్.ముకుందరావు సూచించారు. ప్రధానమంత్రి దనధాన్య కృషియోజన ప్రత్యక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఖండివరం గ్రామంలో శనివారం రైతులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్, ప్రధానమంత్రి పసల్‌బీమా యోజన, నమోడ్రోన్, డ్రోన్ వంటి స్కీమ్‌లతో పాటు అనేక పథకాలు ప్రవేశపెట్టి రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నదని చెప్పారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొండెంపూడి కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎస్.రాజ్‌కుమార్ ఖరీఫ్, రబీ పంటల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అలాగే పండ్లు, కూరగాయల తోటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.సత్తిబాబు వివరించారు. ఈ సదస్సుల్లో కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.కిశోర్, డాక్టర్ పి.బాబు, వ్యవసాయ అధికారిణి ఎ.కృష్ణవేణి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ సదస్సులో విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, టీడీపీ నాయకులు ఎస్‌వీఎస్.నాయుడు, ఎస్.పెదనాయుడు, పంచాయతీ కార్యదర్శి పీలా పద్మావతి, రేణుక, ఎచ్చెర్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఆర్ఏఆర్ఎస్ డీడీ డాక్టర్ ముకుందరావు

మంత్రి మనోహర్‌ను కలిసిన జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర

నర్సీపట్నం అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర శనివారం విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం అభివృద్ధిపై చర్చించారు. పార్టీ పురోగతిపై మంత్రి ఆరా తీశారు. పార్టీ బలోపేతాకి కృషి చేయాలని సూచించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి సూచించినట్టు సూర్యచంద్ర తెలిపారు. అనంతరం మంత్రి మనోహర్‌ను సూర్యచంద్ర సన్మానించారు.



మంత్రి మనోహర్‌ను కలిసిన జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర

కలప స్వాధీనం

నర్సీపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న రూ.లక్ష విలువ చేసే అకేసియా కలపను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం రేంజ్ అధికారి కేవీ రాజేశ్వరరావుకి ముందుగా అందిన సమచారంతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. కోటవురట్ల మండలంలోని లింగాపురం వద్ద సెక్షన్ అధికారి వివేకనంద, గార్డు రాజుబాబు దాడులు చేసి వాహనంతో సహా కలపను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ కలపను నర్సీపట్నం డిపోనకు తరలించారు. అనుమతులు లేకుండా తరలిస్తున్న 152 అకేసియా కలప విలువకట్టగా రూ.1,05,918 వచ్చిందని సంబంధిత రేంజర్ రాజేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేసి అపరాధ రుసుం విధిస్తామని చెప్పారు.



అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న కలప

గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం

నాతవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్థులు పొలం నుంచి వరి దుబ్బును రామాలయానికి తీసుకు వచ్చి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం గౌరీపరమేశ్వర్లను భక్తుల కోలాహలం మధ్య ఊరేగించారు. రామాలయంలో గౌరీపరమేశ్వర్లను నిలిపి సంక్రాంతి వరకు ఉత్సవాలను నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. సంక్రాంతి తర్వాత గౌరీ పరమేశ్వర్లను నిమజ్జనం చేస్తామని వారు చెప్పారు.



ఊరేగింపుకు సిద్ధం చేసిన గౌరీపరమేశ్వర్లు

అధికారుల నిర్లక్ష్యంతోనే బాలికలపై కుక్క దాడి

రోలుగుంట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రావికమతం మండల కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహంలో 12 మంది బాలికలపై పిచ్చికుక్క దాడి ఘటనకు హాస్టల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు స్పష్టం చేశారు. ఈ ఘటనపై జిల్లా జాయింట్ కలెక్టర్‌తో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహ అధికారి నిర్లక్ష్యంతోనే ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. హాస్టల్‌లో మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం చుట్టూ ఉన్న ప్రహరీ గోడను తొలగించి గ్రీన్ మ్యాట్‌ను కట్టి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే పిచ్చికుక్క దాడి ఘటనపై విచారణ చేపట్టి వసతిగృహ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి వలసయ్య, పాంగి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : బుద్ద

అనకాపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. శనివారం ఇక్కడ ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విభజన చట్టంలో విశాఖకు రైల్వే జోన్ మంజూరైనప్పటికీ గత వైసీపీ పాలకులు భూమి కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్థలాన్ని కేటాయించినట్టు చెప్పారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో గూగుల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు మంత్రి నారా లోకేశ్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ, బల్క్ డ్రగ్ పార్కు, గ్రీన్ ఎనర్జీ హైడ్రోజన్ ప్రాజెక్టుల రాకతో పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వెంకటరావు, సూరిబాబు, రమణమూర్తి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

రోలుగుంట. అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 24 పంచాయతీల్లో ఉన్న ఉపాధి కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఈశ్వరరావు తెలిపారు. జాబ్‌కార్డు కలిగిన కూలీలంతా ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈకేవైసీ చేయించుకుంటేనే ఉపాధి పనులు చేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈకేవైసీ చేయించుకోకపోతే ఉపాధి పనులకు అనర్హులని తెలిపారు. ఇప్పటికే అన్ని పంచాయతీల్లో గత పది రోజులుగా ఈకేవైసీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నేడు కాశీపురంలో వైద్య శిబిరం

దేవరాపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాశీపురం గ్రామంలో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు బీఆర్‌డీఎస్ చైర్మన్ రాపేటి రామకొండలరావు తెలిపారు. ఎన్ఆర్ఐ ఆస్పత్రి, బీఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గుండె జబ్బులు, జీర్ణకోశ, కిడ్నీ, చెవి, ముక్కు, చర్మ, గైనిక్ వ్యాధులకు సంబంధించి వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు.

మాడుగులలో వర్షం

మాడుగుల/మాడుగుల రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మాడుగుల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండ తీవ్రంగా కాసింది. ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. మూడు గంటలు దాటిన తరువాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో మండల ప్రజలు ఉపశమనం పొందారు.

ఉరలోవకొండ భూ సమస్యలు పరిష్కరించాలి

మాడుగుల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉరలోవకొండ భూ సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాడుగుల మండలంలోని వీజే.పురం, కృష్ణాపురం, రావికమతం మండలం కొమిరి గ్రామాల్లో ఆరో విడత భూ పంపిణీలో పట్టాలు ఇచ్చిన 450 మంది రైతుల సర్వే నంబర్లు సరిచేస్తూ, వెబ్‌ల్యాండ్‌లో పేర్లు నమోదు చేసేలా గ్రామ సభలు నిర్వహించాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ గత నెల 27వ తేదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్న విషయాన్ని కూటమి నాయకులు గుర్తించాలని కోరారు. కలెక్టర్ ఆదేశాలు అధికారులు అమలు చేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఎం నాయకులు ఇరట నరసింహమూర్తి, కార్లి భవాని ఉన్నారు.

'సంక్షేమమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం'

బుచ్చెయ్యపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని జిల్లా సేవా ప్రముఖ్ గల్రెడ్డి జగదీశ్ పేర్కొన్నారు. మండలంలోని వడ్డాది ఎన్టీఎస్ స్కూల్ ఆవరణలో శనివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంక్షేమమే ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. సమాజంలో ఐక్యత పెంచడం ద్వారా దేశ బలాన్ని పెంచడం సంఘ్ ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఎస్ స్కూల్ అధినేత రామరాజు, నాయకులు దూది రాజేశ్, జి.మహలక్ష్మీనాయుడు, వై.సన్యాసిరావు పాల్గొన్నారు.

గురునాథరావుకు నివాళులు

బుచ్చెయ్యపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో దిబ్బిడి గ్రామంలో శనివారం మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు జయంతి నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు గురునాథరావు విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు మాట్లాడుతూ గురునాథరావు ఎమెల్యేగా, ఎంపీగా, మంత్రిగా ఎన్నో సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.అచ్చంనాయుడు, దొండా లలిత, నారాయణమూర్తి, జి.చినబాబు, కె.జనార్ధనావు పి.మాణిక్యం, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటు చోరీ సంతకాల సేకరణకు అనుమతి ఇవ్వండి



పట్టణ సీఐకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సీపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటు చోరీ సంతకాల సేకరణకు అనుమతి ఇవ్వాలని డీసీసీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న కోరారు. ఈ మేరకు శనివాసం స్థానిక నాయకులతో కలిసి సీఐ గోవిందరావుకు వినతి పత్రం అందజేశారు. ఆదివారం జరిగే సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

గంజాయి సాగు, రవాణాపై ప్రత్యేక నిఘా: ఎస్పీ



నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎస్పీ, డీఎస్పీ

అరకులోయ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక సర్కిల్ పోలీస్‌స్టేషన్ ను శనివారం ఎస్పీ అమిత్‌బర్దర్ వార్షిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పాత కేసులవివరాలతో పాటు గంజాయి నిర్మూలనలో చర్యలపై అడిగి వివరాలను తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలో నమోదవుతున్న నేరాలపై ఆరా తీశారు. ఆవరణలో నూతన పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేయాలన్నారు. పర్యాటక సీజన్ ప్రారంభమైనందున పట్టణంలో పార్కింగ్ సమస్య, ట్రాఫిక్ జామ్ తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ తనిఖీలో డీఎస్పీ షేక్ షెహబాజ్ అహ్మద్, సీఐ హిమగిరి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి

» సమగ్ర శిక్ష రాష్ట్ర సహాయ పర్యవేక్షణ అధికారి కల్పన



మాట్లాడుతున్న రాష్ట్ర సహాయ పర్యవేక్షణ అధికారి కల్పన

పెదబయలు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సర్వ శిక్ష రాష్ట్ర సహాయ పర్యవేక్షణ అధికారి కల్పన స్పష్టం చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి శనివారం వరకు జరిగిన టీచింగ్ ఎట్ ద రైట్ లెవెల్ (తర్ల్) శి క్షణ చివరి రోజున స్థానిక శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలందించారు. గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అం దించాలన్నారు. ప్రతి విద్యార్థీ అన్ని సబ్జెక్టుల్లో పూర్తి స్థాయి సామర్థ్యం పెంపొందించేలా అభ్యాసన జరగాలన్నారు. తెలుగులో చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు తర్ఫీదు చేయాలన్నారు. విద్యారంగాన్ని బలోపేతానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో వెనుకబడి ఉండడం సరైన పద్ధతి కాదని అసహనంవ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎంఈవోలు కొమ్ము కృష్ణమూర్తి, గుమ్మ పుష్పజోసెఫ్, డీఆర్‌పీలు, సమగ్ర శిక్ష సిబ్బంది, పాల్గొన్నారు.

పరిహారం కోసం హైవే బాధితుల ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు

జి.మాడుగుల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 516ఈతో నష్టపోయిన తమకు పరిహారం చెల్లించాలని బాధితులు శనివారం డిమాండ్ చేశారు. గెమ్మెలి పంచాయతీ కడగెడ్డ, ఒరిగెలపాలెం, ములక్కాయపుట్టు గ్రామాల గిరిజనులకు రహదారి నిర్మాణంలో భాగంగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన హైవే అధికారులు ఇంతకు వరకు చెల్లింపులు చేయకపోవడంతో వారు మండిపడ్డారు. కాఫీ, మిరియాలపై ఆధారపడి జీవిస్తున్న తమకు ఇంత వరకు పరిహారం చెల్లించపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ అకౌంట్లో జమచేయాలని, లేని పక్షంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అలాగే, పరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి.సీతారాంనాయుడు, చిరంజీవినాయుడు, శ్రీను, బాధితులు పాల్గొన్నారు.

శ్రమదానంతో రహదారి మరమ్మతులు



రహదారి మరమ్మతులు చేపడుతున్న ఆదివాసీలు

గూడెంకొత్తవీధి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డి.కొత్తూరు-బోనంగిపల్లి రహదారిని రెండు గ్రామాల ఆదివాసీలు శ్రమదానం చేసి మరమ్మతులు చేసుకున్నారు. డి.కొత్తూరు నుంచి బోనంగిపల్లి గ్రామం వరకు మెటల్ రోడ్డు ఉంది. వర్షాలకు ఈ రహదారి అధ్వానంగా మారింది. పలు చోట్ల కోతకు, భారీ గోతులు ఏర్పడ్డాయి. దీంతో వర్షం పడితే గ్రామానికి నాలుగు చక్రాల వాహనాలు, అంబులెన్సులు వచ్చే పరిస్థితి లేదు. ఈ స్థితిలో బోనంగిపల్లి, చెక్కరాయి గ్రామాలకు చెందిన 100కుటుంబాల ఆదివాసీలు శనివారం శ్రమదానం చేసి రెండు కిలోమీటర్ల రహదారిని బాగు చేసుకున్నారు. గోతులను పూడ్చుకున్నారు. గ్రామానికి తారు రోడ్డు నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బాలికలు విద్యలో రాణించాలి: ఎస్‌ఐ

చింతపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): బాలికలు విద్యలో రాణించాలని స్థానిక ఎస్‌ఐ వి. వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వాసవ్య మహిళా మండలి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ బాలికలు స్వేచ్ఛగా ఎదగాలన్నారు. ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే 1098, 112, 181 నంబర్లకు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం డైరెక్టర్ సునీతరాణి, మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, బాలికలు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

సీలేరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్స్ వ ర్కర్స్ యూనియన్ హెచ్ 176 (సీ ఐ టీయూ)అధ్యక్ష కార్యదర్శులు బి లక్ష్మణరావు, టి విష్ణుకుమార్‌రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగ, కార్మికుల సమస్యలపై ఏపీ పవర్ జేఏసీ ఈ నెల 15న సమ్మెకు పిలుపు నిచ్చిందని, దానికి మద్దతు తెలిపామన్నారు.

పాడేరు ఐటీడీఏ ముట్టడి రేపు

పాడేరురూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ ప్రాంతంలో శత శాతం ఉద్యోగ రిజర్వేషన్ సాధనలో భాగంగా ఈ నెల 13వ తేదీన చేపట్టనున్న పాడేరు ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయాలని ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్.సత్యనారాయణ, ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మాన పడాల్, కో- కన్వీనర్ భాను సీహెచ్ రావు కోరారు. గిరిజన సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

న్యాయం చేయాలని గిరిజన యువతి అభ్యర్థన

అనంతగిరి, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి):మండలంలోని గుమ్మ పంచాయతీ కరివేసు గ్రామానికి చెందిన కేరంగి చిన్నలమ్మ ఆశ పోస్టుకు ఎంపిక చేసి న్యాయం చేయాలని అభ్యర్థించారు. గ్రామంలో ఆశ కార్యకర్త పోస్టుకు సంబంధించి పాడేరులోని జరిగిన ఇంటర్వ్యూలో అర్హత సాధించానని, అయితే,తనను కాదని, వేరే మహిళలకుఇచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు.

'స్థానిక' ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయండి

పార్టీ శ్రేణులకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

చింతపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆదివాసీలకు పార్టీ శ్రేణులు అవగాహన కల్పించాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజక వర్గం ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో పార్టీ కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ వైసీపీ గత ఐదేళ్ల పాలనలో గిరిజన గ్రామాల దయనీయ స్థితిని ఎదుర్కొన్నాయన్నారు. గత ఏడాదిన్నర కాలంలో కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ స్పీడ్‌తో అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు.

వైసీపీ పాలనలో తిరోగమనం

గత ఐదేళ్లలో ఎక్కడైనా ఒక్క ఆదివాసీ కుటుంబానికి ఒక్క పక్కా గృహం వైసీపీ ప్రభుత్వం మంజూరు చేసిందా? గ్రామాలకు రోడ్లు నిర్మించారా? కనీసం గోతులైనా పూడ్చారా అన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, మెగా డీఎస్సీ, పోలీసుశాఖలో నియామకాలు, అన్నక్యాంటీన్లు అమలులోకి తీసుకొచ్చారన్నారు. ప్రతి ఏడాదీ డీఎస్సీ ఉంటుందని లోకేశ్ ప్రకటించారన్నారు. కూటమి ప్రభుత్వం రూ. 2.85కోట్లు వెచ్చించి తారు రోడ్లు నిర్మించిందన్నారు. చింతపల్లిలోనే రూ.23 కోట్లతో కనెక్టివిటీ గ్రావెల్ రోడ్లు నిర్మిస్తున్నారన్నారు. కిలుముల గ్రామానికి రూ. 7.75 కోట్లతో తారు నిర్మిస్తున్నట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 35వేల పక్కా గృహాలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, నేత చల్లంగి లక్ష్మణరావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కిల్లో ఊర్మిళ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ గెమ్మెలి అబ్బాయినాయుడు, టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, రీమల ఆనందరావు, లక్కోజు భూషణం, సోమేశ్, అంద్రాబు లక్ష్మణ్, బేరా సత్యనారాయణ పడాల్, ఏఎంసీ డైరెక్టర్లు పెదిరెడ్ల బేతాళుడు, కేశ్వరరావు పాల్గొన్నారు.

కార్తీక మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు

పాడేరురూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ శైవక్షేత్రం ఉమానీలకంఠేశ్వరస్వామి వారి సమేత రాజరాజేశ్వరి ఆలయంలో ఈ నెల 21వ తేదీ నుంచి వచ్చే నెల 21వ తేదీ వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా నెల రోజులు చేపట్టే ప్రత్యేక పూజలు, నాగుల చవితి, వనభోజనాలు తదితర కార్యక్రమాలపై ముద్రించిన పోస్టర్‌ను శనివారం ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దల సమక్షంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు చీపురు రమాదేవి, ఎస్.శ్రీనివాస్ కుమార్, ఎస్.కొండలరావు, కె.వెంకటరమణ, కె.రామారావు, వర్తక సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న సంఘం నాయకులు

జి.మాడుగుల, అక్టోబరు 11 (ఆంధ్రజోతి): రాష్ట్ర ప్రభుత్వం వీవోఏల మూడేళ కాలప రిమిత సర్క్యులర్ రద్దు చేయడంపై వీవోఏల సంఘం నేతలు హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం సంఘం మండల అధ్యక్షుడు ఎస్.మత్స్యలింగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ మేరకు వీవోఏల మూడేళ్ల కాలపరిమితిని రద్దు చేసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు చిట్టిబాబు, కొండలరావు, పిన్నయ్య, సం ఘం నాయకులు దేవినాయుడు, లక్ష్మణ్, సింహాచలం, ధర్మ, కాశీ, సుధ, పుష్ప, పద్మ, బా లన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు: డీఈవో



మాట్లాడుతున్న డీఈవో బ్రహ్మాజీరావు

హుకుంపేట అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి); విద్యార్థుల భవిష్యత్తుకు ప్రతి ఉపాధ్యాయులే కృషి చేయాలని డీఈవో పి, బ్రహ్మాజీరావు సూచించారు. శనివారం మండల కేంద్రంలో శనివారం జరిగిన ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి డీఈవో హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంఈఓ ఈశ్వరరావును ఆయన ఇంతవరకు జరిగిన శిక్షణకు సంబంధించి వివరాలు, ఎంత మంది ఉపాధ్యాయులు తదితర విషయాలను ఆడిగి తెలుకున్నారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ, ఉపాధ్యాయులు పిల్లల తల్లి దండ్రులకు చదువుపైన అవగాహన కల్పించారు. వారు చెడు మార్గాల్లో తిరగ కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో తక్కువగా ఫలితాలు వచ్చాయని, ఈ సారి ఉపాధ్యాయులు తగినంత మంది ఉన్నందున శత శాతం ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఎస్. చెల్లయ్య ఎంఈఓ భాస్కరరావు, స్థానిక హెచ్‌ం కంబిడి సువర్ణరాజు సాగరి ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యం పెంచాలి: ఎంఈవో

డుంబ్రిగుడ: గిరిజన చిన్నారుల్లో విద్యా సామార్థ్యాలు మెరుగుపడేలా బోధన సాగించాలని ఎంఈవో సుందరరావు కోరారు. స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో తర్ల్ శిక్షణ ముగింపు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదుల్లో సమయ పాలన పాటించాలన్నారు. విద్యార్థుల్లో ఉత్సాహం పెంపొందేలా బోధించాలన్నారు. రెండు దశల్లో 382 మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించినట్టు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు చిన్నారుల అప్పగింత



చిన్నారులను అప్పగిస్తున్న ఎస్‌ఐ

డుంబ్రిగుడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అరకులోయ గురుకుల విద్యాలయం నుంచి తప్పిపోయిన చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించినట్టు స్థానిక ఎస్‌ఐ పాపినాయుడు తెలిపారు. అరకులోయ విద్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన ఇద్దరు చిన్నారులు చదుతున్నారన్నారు. వారు డుంబ్రిగుడ వైపు నడుచుకుంటు వస్తుండగా గుర్తించి ఆ రా తీశామన్నారు. తల్లిదండ్రులకు పిల్లల సమాచారం అందించామని అ న్నారు. తల్లిదండ్రులు రావడంతో చిన్నారులను వారికి అప్పగించామన్నారు. ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించాలని కౌన్సెలింగ్ నిర్వహించి పంపించామని ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు



జి. మాడుగులలో ర్యాలీ చేపడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

కొయ్యూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): భారతీయులది సనాతన ధర్మమని ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీఎంఎస్ లోవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శరభన్నపాలెంలో శనివారం ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మా ట్లాడారు.భారతీయులంతా సంఘటితంగా మెలగాలని సూచించారు. ఎందరో ప్రాణ త్యాగాలతో సాధించిన స్వా తంత్ర్యాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. స్వా మి వివేకానంద ఆశయాలను వివరించారు.

జి.మాడుగుల: ఆర్‌ఎస్‌ఎస్ వంద వసంతాలు పురస్కరించుకొని విశ్వహిందు పరిషత్ జిల్లా ధర్మప్రచారకులు రీమలి అప్పలరాజు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నగర సంకీర్తనలు చేపట్టారు. ముఖ్య అతిథిగా ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రచారప్రముఖులు టి. బాబురావుఆర్‌ఎస్‌ఎస్ సాధించిన విజయాలను వివరించారు. కార్యక్రమంలో మత్స్యరాజు, కె.బాలరాజు జి.ప్రసాద్, లక్ష్మి, వెంకటరమణ, ధార్మిక సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.

'రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం'

పెదబయలు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతులకు వ్యవసాయ ఉత్పాదకతను మె రుగు పరచడమే ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక పీఏసీఎస్ చైర్‌పర్సన్ నరంజి ప్రసాదరావు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన వర్చువల్ కార్యక్రమాన్ని స్థానిక బ్యాంకులో వీక్షించారు. అనంతరం ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు.సాగునీటి సదుపాయం కల్పన, దీర్ఘ కాలిక రుణాలు అం దించి వారి ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొర్రలక్ష్మణరావు, మాజీ డైరెక్టర్ సుబ్బారావు, సన్యాసి, అప్పలనాయుడు, వెంకటరమణ, రాజారవు, కోఆపరేటివ్ కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

నేడు చెండా ఏలియా సంస్మరణ సభ

సీలేరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పాడేరులో ఈ నెల 12న జరగనున్న డాక్టర్ చెండా ఏలియా సంస్మరణ సభను జయప్ర దం చేయాలని దండకారణ్య విమోచన సమితి జిల్లా కార్యదర్శి మనోజ్‌కుమార్ కోరారు. ఈ మేరకు శనివారం సీలేరు పరిసర గ్రామాల్లో పోస్టర్లు పంపిణీ చేశారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

బొర్రాకు 2 వేల మంది పర్యాటకులు

అనంతగిరి, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రాగుహలకు శనివారం 2వేల మంది పర్యాటకులు సందర్శించారు. వీరి ద్వారా రూ. 1.9 లక్షల ఆదాయం వచ్చినట్టు మేనేజర్ గౌరీ శంకర్ తెలిపారు. మండలంలోని కాఫీ ప్లాంటేషన్, కటికి, తాటిగుడ, సరియా జలపాతాల వద్ద పర్యాటకులు సందడిచేశారు.

మొక్కలు పెంపకంపై శ్రద్ధ చూపాలి: ఏపీవో



మొక్కలు నాటుతున్న ఏపీవో అప్పలరాజు

కొయ్యూరు, అక్టో బరు 11 (ఆంధ్ర జ్యోతి): మొక్కలు పెంపకంపై గిరిజనులు శ్రద్ధ చూపాలని ఉపాధి ఏపీవో అప్పల రాజు సూచించారు. మండలంలోని బూదరాళ పంచాయతీ గరిమండ గ్రామంలో నాటుతున్న సిల్వర్ ఓక్ మొక్కలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో స్వయంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి: ఎస్‌ఐ

చింతపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని స్థానిక ఎస్సై సురేశ్ తెలిపారు. శనివారం జీకేవీధి-చింతపల్లిప్రధాన రహదారిలో హెల్మెట్ ప్రాముఖ్యతను వివరిస్తూ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అత్యధికశాతం ప్రమాదాల్లో హె ల్మెట్ లేక మృతి చెందుతున్నారన్నారు.

సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు భూమి పూజకు ససేమిరా

» హామీలు అమలు చేసిన తర్వాతే పనులు చేపట్టాలన్న నిర్వాసితులు



పంప్డ్ స్టోరేజీ భూమి పూజను అడ్డుకుంటున్న నిర్వాసితులు

సీలేరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలం సీలేరు సమీపంలోని పార్వతీనగర్‌లో శనివారం పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు మెగా కంపెనీ ప్రతినిధులు భూమి పూజ చేస్తుండగా నిర్వాసితులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా దండకారణ్య విమోచన సమితి జిల్లా కార్యదర్శి, పెసా కమిటీ అధ్యక్షుడు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయకుండా పనులు నిర్వహిస్తే ప్రతిసారి ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. తమకు ఎటువంటి నష్టపరిహారం, న్యాయం చేయకుండా భూమి పూజ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ప్రజాభిప్రాయ సేకరణలో తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాత ఏ పని అయినా చేయాలన్నారు. దీంతో పూజా కార్యక్రమాన్ని మెగా కంపెనీ ప్రతినిధులు నిలిపివేశారు. అనంతరం పార్వతీనగర్‌లో జరిగిన నిర్వాసితుల సమావేశంలో మనోజ్‌కుమార్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో నిర్వాసిత గ్రామాలకు నష్ట నివారణ చర్యలు చేపట్టిన తరువాతే పనులను చేపట్టాలన్నారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీనగర్, బూసుకొండ, శాంతికోరి నిర్వాసితులు పాల్గొన్నారు.

వలసగెడ్డ కాలనీలో తాగునీటి సమస్య



కాలనీలో రక్షిత పథకం కోసం నాలుగు నెలల క్రితం వేసిన బోరు

సీలేరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం దుప్పులవాడ పంచాయతీ వలసగెడ్డ కాలనీలో తాగునీటి సమస్యను తీర్చాలని ఉపసర్పంచ్ మంగరాజు, గ్రా మానికి చెందిన గిరిజన మహిళలు కో రారు. గ్రామంలో కనీసం బోర్లు లేకపోవడంతో సమీపంలోని ఊట గెడ్డనీ టిని తెచ్చుకుని అవసరాలను తీర్చుకుంటున్నామని తెలిపారు. గత నాలుగు నెలల క్రితం గ్రామానికి తాగునీటి పథకం మం జూరు చేసి అధికారులు కంటి తుడుపుగా బోరువేశారన్నారు. మిగతా వాటర్ ట్యాంక్, మోటారు, పైప్‌లైన్ ఏర్పాటు తదితర పనులను నిర్వహించడలేదని ఆరోపించారు.దీనిపై ఉన్నతాధికారులెవరూ పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఇకనైనా స్పందించి రక్షిత పథకానికి సంబంధించిన పనులను పూర్తి చేసి తాగునీటిని అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సహకరించాలి: ఎస్‌ఐ



ట్రాఫిక్ రూల్స్‌పై వివరిస్తున్న ఎస్‌ఐ రామకృష్ణ

ముంచంగిపుట్టు, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం జరిగే వారపు సంత రోజు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అందరూ సహకరించాలని స్థానిక ఎస్‌ఐ జె.రామక్రిష్ణ అన్నారు. శనివారం సంతలో ట్రాఫిక్స్ రూల్స్‌పై అవగాహన క ల్పించారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలను నిలపరాదని, కేటాయించిన స్థలంలోనే వాహనాలను నిలుపు చేయాలని సూచించారు. ఎవరైనా వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా రహదారిపై నిలిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటోలు, జీపులు, వ్యాన్లు, ద్విచక్ర వాహనాల డ్రైవర్లు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి సింహాచలం, పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకన్న కల్యాణం

సీలేరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలం సీలేరులో శనివారం వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. అర్చకుడు రామాచారి ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కల్యాణం జరిపారు.

కాఫీ కార్మిక హెల్పర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



అధ్యక్షుడుగా రాజు



ప్రధాన కార్యదర్శి వెంకటగిరి

చింత పల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కాఫీ కార్మిక హెల్పర్ల సంఘం అధ్యక్షు డిగా కొర్ర రాజు, ప్రధాన కార్యదర్శిగా మోరి వెంకట గిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ తెలిపారు. శనివారం ఆధ్వర్యంలో కాఫీ కార్మిక హెల్పర్లు సమావేశమయ్యారు. ఈమేరకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితోపాటు ఉపాధ్యక్షులుగా ఎస్.కనకపల్లి, మారి మత్స్య వెంకటేష్, కొర్ర రామారావు, సింహాచలం, సహాయ కార్యదర్శిలుగా మురళి, నాగేశ్వరరావు, కోన నాగేశ్వరరావు, బాబూరావు ఎంపికయ్యారు. కోశాధికారిగా ఎ.కన్నాథం, గౌరవాధ్యక్షులుగా ఎల్. సుందరరావు, జిల్లా కమిటీ సభ్యులుగా మరో 12మంది సభ్యులు ఎన్నియ్యారు.

నక్కమెట్ట-నూతులులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గూడెంకొత్తవీధి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నక్కమెట్ట-నూతులు గ్రామాలకు తారు రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం రూ.1.5కోట్ల నిధులు విడుదలచేసిందని టీడీపీ నేత ముక్కలి మహేశ్ అన్నారు. శనివారం ఈ నిర్మాణానికి సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరితో కలిసి టీడీపీ నేత భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంబాబు, జనసేన నాయకులు రాంబాబు, వైసీపీ నాయుడు కృప, టీడీపీ నాయకుడు రాజు పాల్గొన్నారు.

జాతీయస్థాయి షటిల్ బ్యాడ్మింటన్‌కు ఎంపిక



షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన యశ్వంత్ తేజ్‌తో ప్రిన్సిపాల్, కోచ్ రాజాబాబు

అనంతగిరి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొడ్డచెట్టు కాలనీకి చెందిన బి.యశ్వంత్‌తేజ్ జాతీయస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్టు అరకులోయ క్రీడాపాఠశాల ప్రిన్సిపాల్ పీఎస్‌ఎన్.మూర్తి శనివారం తెలిపారు. ఈనెల 13 తేదీ నుంచి 18 తేదీ వరకు హైదరాబాద్ జేఎస్‌కే చేతన్ ఆనంద్ స్పోర్ట్స్ సెంటర్‌లో జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీలకు అండర్-13 విభాగంలో క్రీడా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బి.యశ్వంత్‌తేజ్ ఎంపికయ్యారన్నారు. విద్యార్థిని అనంతగిరి ఈఎం ఆర్‌సీ పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.సన్యాసినాయుడు, కోచ్ రాజాబాబు అభినందించారు.

సబ్ స్టేషన్ ప్రాంగణం.. మురుగుమయం!

విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణం మురుగుతో నిండిపోయింది. వర్షాల నీరుతో పాటు డ్రైనేజీ నుంచి వచ్చే మురుగు కలిసి ఏకంగా రహదారిని మూసేసింది. దీంతో సబ్ స్టేషన్ లోపలకు వెళ్లడానికి సిబ్బందికి అవకాశం లేక తీవ్రమైన ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

రావికమతం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కింతలి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి సబ్ స్టేషన్ వరకు వెళ్లే రోడ్డు లోతట్టు ప్రాంతంలో ఉంది. దీంతో వర్షం కురిసినప్పుడు పారే నీటితో పాటు వేపాడవీధి డ్రైనేజీ నీరు ఎటూ పోయే మార్గం లేక ఈ రహదారిపైకి వచ్చేస్తున్నది. ఈ నీరు నిల్వ ఉండిపోయి మురుగు మయమవుతోంది. దీంతో సబ్ స్టేషన్ కార్యాలయానికి వచ్చిపోయే వినియోగదారులు, సిబ్బంది ఇబ్బందుకు పడుతున్నారు.

విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలోనే మురికి నీరు

రాకపోకలకు వినియోగదారులు, సిబ్బంది అగచాట్లు

ఈ సమస్య ఏడాది కాలంగా పరిష్కారం కాకపోవడం విశేషం. ఉన్నతాధికారులు వచ్చి చూసి వెళ్లడమే తప్పితే పరిష్కార మార్గం చూపడం లేదు. సమస్య సబ్ స్టేషన్‌ది కాబట్టి వారే చేసుకోవాలని పంచాయతీ వారు చెబుతున్నారు. ఈ విషయమై ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా సబ్ స్టేషన్‌కు వచ్చే మార్గం లోతుగా ఉండడంతో వర్షం నీటితో పాటు డ్రైనేజీ నీరు ఇక్కడే నిలిచిపోతున్నదని చెప్పారు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. క్వారీ బుగ్గ, మట్టితో కప్పి ఎత్తు చేయిస్తామని, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.


రావికమతం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిలిచిపోయిన మురుగు నీరు


నిర్మాణంలో ఉన్న కేజీబీవీ కళాశాల భవనం ఇదే..

చురుగ్గా కేజీబీవీ కాలేజీ భవన నిర్మాణం

మాకవరపాలెం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భీమబోయిన పాలెం గ్రామంలో కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల భవన నిర్మాణం చురుగ్గా సాగుతోంది. సమగ్రశిక్షా ద్వారా రూ.168.02 లక్షలతో ఈ భవన నిర్మాణానికి ఈ ఏడాది ఏప్రిల్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రెండు అంతస్తుల భవనం శ్లాబు కూడా పూర్తయింది. ప్రస్తుతం ప్లాస్టరింగ్ పనులు చేపడుతున్నారు. వచ్చే ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఈ భవనం అందుబాటులో వస్తుందని అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతుండడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జనసేనలో యాదవుల చేరిక


యాదవులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇన్‌చార్జి రాజు

రోలుగుంట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కొత్తకోట గ్రామానికి చెందిన పలువురు యాదవులు జనసేన పార్టీ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు సమక్షంలో శనివారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక యాదవ సంఘం నాయకులు గొంప చంటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం గొంప వెంకటలక్ష్మి, బర్ల బాబుజీ, అయితి రాజు, ముకుకోటి కోటి మధు, మురుకోటి పవన్, గొంప నానాజీ, గొలగాని అప్పలరాజు, తురాల సత్యవతి, అయితి మాధవి జనసేన పార్టీలో చేరారు. ఇంతవరకు రాజకీయాలకు దూరంగా ఉన్న తాము పవన్ కల్యాణ్ నాయకత్వం, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చామని తెలిపారు. యాదవు అభివృద్ధి, సంక్షేమానికి జనసేన కృషి చేస్తున్నదని పార్టీ ఇన్‌చార్జి రాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో చోడవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి చినబ్బాయి, సీనియర్ నాయకులు పాశవు నగేశ్, బలిజి చిరంజీవి, కలం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు రోడ్డులో గుంతలు పూడ్చివేత


మలునాయుడుపాలెం వద్ద గుంతలు పూడ్చుతున్న దృశ్యం

సబ్బవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పినగాడి-కె.కోటపాడు మార్గంలో గల మలునాయుపాలెం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై గోతులు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీనిపై ఇటీవల 'రహదారి దుర్లభం' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. సర్పంచ్ బోను దేముడమ్మ వెంటనే స్పందించారు. సొంత నిధులతో తన భర్త దేముడు పర్యవేక్షణలో ప్రధాన రహదారిపైకి వరద నీరు రాకుండా శనివారం రోడ్డు పక్కన కాలువ తవ్వించారు. అదే విధంగా రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతలను పూడ్చివేయించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని అంతా కోరుతున్నారు.

నేడు హన్‌మాన్ శోభాయాత్ర

లంకెలపాలెం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : హన్‌మాన్ శోభాయాత్రను ఆదివారం లంకెలపాలెంలో నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధి మడక రమేశ్‌నాయుడు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ఇక్కడి హనుమాన్ ఆలయం వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభిస్తామన్నారు. ఆలయం నుంచి గొన్నావానిపాలెం, ఇ-మర్రిపాలెం, ఫార్మాసిటీ పునరావాస కాలనీ, వినాయకనగర్, శ్రీరామ్‌నగర్ కాలనీ, మంత్రిపాలెం, పెదముషిడివాడ, మడకపాలెం, మారేడిపూడి, సాలాపువానిపాలెం, తాడి గ్రామాల మీదుగా తిరిగి లంకెలపాలెం చేరుకుంటుందని వివరించారు. భక్తులంతా ఈ యాత్రలో పాల్గొనాల్సిందిగా కోరారు.

'పీఎం ధన్-ధాన్య కృషి యోజన'పై అవగాహన

సబ్బవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : 'ప్రధాన మంత్రి ధాన్య కృషీ యోజన పథకం ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని శనివారం ఇక్కడి మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేశారు. ఎంపీడీవో పి.పద్మజ పలువురు అధికారులు, రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని తెలుగులో అనువాదించి వివరించారు. ఈ పథకం ప్రాధాన్యత, ఉద్దేశ్యం ప్రధాని మాటల ద్వారా అంతా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏవో పీవీ పంతులు, మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, ఏఈవో బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ముళ్ల పొదలతో భయం.. భయం..

వాడచీపురుపల్లికి వెళ్లే రహదారిలో అవస్థలు


రహదారి ఆనుకొని ఉన్న ముళ్ల పొదలు

పరవాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలపాక నుంచి ఉప్పుగల్లేరు, దళాయిపాలెం మీదుగా వాడచీపురుపల్లికి వెళ్లే రహదారి ముళ్ల పొదలతో దర్శనమిస్తుంది. ఇరువైపులా ముళ్ల పొదలు పెరిగిపోవడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి దళాయిపాలెం, కలపాక, హిందూజా పవర్ ప్లాంట్‌కు వెళ్లే వాహనాలతో రద్దీగా ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ముఖ్యంగా రహదారిలోని పలు మలుపుల వద్ద ముళ్లపొదలు రహదారికి సగం ఆవరించి ఉండడంతో వాహనాలు తప్పించే క్రమంలో రహదారి అంచులు దిగాల్సి వస్తుంది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనాలు బోల్తాపడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి ముళ్లపొదలను తొలగించాలని కోరుతున్నారు.

సుందర భవనం.. నిరుపయోగం!

ఆరేళ్లు నిర్లక్ష్యంగా వదిలేసిన బాలికల వసతిగృహ భవనం

రూ.2 కోట్లతో నిర్మాణం.. పట్టించుకోని అధికార గణం

నాతవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నాతవరం మండలం డి.యర్రవరం గ్రామంలో బాలికల వసతిగృహ నూతన భవనం నిరుపయోగంగా ఉంది. 2017లో టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ వసతిగృహ భవనానికి రూ.2 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో రెండేళ్లలో భవనాన్ని పూర్తిచేయగా, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసింది. దీంతో రెండస్థుల వసతిగృహ భవనం ఆరేళ్లుగా నిరుపయోగంగా ఉండిపోయింది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ భవనం వినియోగంలోకి వస్తుందని అందరూ భావించారు. అందుకు అనుగుణంగానే బాలికల వసతిగృహ భవనాన్ని ప్రారంభించడానికి అధికారులు రెండు సార్లు సన్నాహాలు చేసినా ఫలితం లేకపోయింది. ఫలితంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి డి.యర్రవరం ఉన్నత పాఠశాలకు వచ్చి చదువుకునే బాలికలకు వసతి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ భవనాన్ని ప్రారంభించి తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.


ఆరేళ్లుగా ప్రారంభానికి నోచుకోని భవనం ఇదే..

ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

రోలుగుంట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 24 పంచాయతీల్లో ఉన్న ఉపాధి కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఈశ్వరరావు తెలిపారు. జాబ్‌కార్డు కలిగిన కూలీలంతా ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈకేవైసీ చేయించుకుంటేనే ఉపాధి పనులు చేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈకేవైసీ చేయించుకోకపోతే ఉపాధి పనులకు అనర్హులని తెలిపారు. ఇప్పటికే అన్ని పంచాయతీల్లో గత పది రోజులుగా ఈకేవైసీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నేడు కాశీపురంలో వైద్య శిబిరం

దేవరాపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాశీపురం గ్రామంలో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు బీఆర్‌డీఎస్ చైర్మన్ రాపేటి రామకొండలరావు తెలిపారు. ఎన్ఆర్ఐ ఆస్పత్రి, బీఆర్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థల సౌజన్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గుండె జబ్బులు, జీర్ణకోశ, కిడ్నీ, చెవి, ముక్కు, చర్మ, గైనిక్ వ్యాధులకు సంబంధించి వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు.

మాడుగులలో వర్షం

మాడుగుల/మాడుగుల రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మాడుగుల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండ తీవ్రంగా కాసింది. ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. మూడు గంటలు దాటిన తరువాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో మండల ప్రజలు ఉపశమనం పొందారు.

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

మాడుగుల-మోదమాంబ రోడ్డులో కిందకు వేలాడుతున్న వైనం

వైర్లపైనే ఏపుగా పెరిగిపోయిన పొదలు, చెట్ల కొమ్మలు

పట్టించుకోని అధికారులు.. ఆందోళనలో వాహన చోదకులు

మాడుగుల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మాడుగుల బస్టాండ్ నుంచి మోదమాంబ కాలనీకి వెళ్లే రహదారిలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా పరిణమించాయి. వైర్ల కిందకు ఉండడం.. వాటిపైనే చెట్ల కొమ్మలు, పొదలు ఏపుగా పెరిగిపోవడంతో అటుగా రాకపోకలు సాగించే వాహన చోదకులు, స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. చిన్న గాలి వీచినా చెట్ల కొమ్మలు, పొదలు విద్యుత్ వైర్లపై ఒరిగేలా ఉన్నాయి. దీనికితోడు ఈ రోడ్డు మధ్యలోనే విద్యుత్ స్తంభం ఉంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు, ప్రయాణికులు, స్థానిక ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. కాగా, ఈ రహదారి మీదుగానే పాడేరు, అనకాపల్లి, విశాఖపట్నం బస్సు సర్వీసులను తిప్పే యోచనలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి విదుత్ స్తంభాన్ని వేరే చోటకు మార్చాలని, వైర్లను సరిచేయాలని, చెట్టు కొమ్మలు, పొదలు తొలగించాలి వారు కోరుతున్నారు.



కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లకు ఆనుకుని ఏపుగా పెరిగిన పొదలు, చెట్ల కొమ్మలు

రైతు సంక్షేమ పథకాలను వినియోగించుకోండి

అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్ ఉప సంచాలకులు డాక్టర్ ముకుందరావు

చీడికాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్.ముకుందరావు సూచించారు. ప్రధానమంత్రి దనధాన్య కృషియోజన ప్రత్యక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఖండివరం గ్రామంలో శనివారం రైతులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం కిసాన్, ప్రధానమంత్రి పసల్‌బీమా యోజన, నమోడ్రోన్, డ్రోన్, త్రీడి వంటి స్కీమ్‌లతో పాటు అనేక పథకాలు ప్రవేశపెట్టి రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నదని చెప్పారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొండెంపూడి కృషివిజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్.రాజ్‌కుమార్ ఖరీఫ్, రబీ పంటల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అలాగే పండ్లు, కూరగాయల తోటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.సత్తిబాబు వివరించారు. ఈ సదస్సుల్లో కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.కిశోర్, డాక్టర్ పి.బాబు, వ్యవసాయ అధికారిణి ఎ.కృష్ణవేణి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ సదస్సులో విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, టీడీపీ నాయకులు ఎస్‌వీఎస్.నాయుడు, ఎస్.పెదనాయుడు, పంచాయతీ కార్యదర్శి పీలా పద్మావతి, రేణుక, ఎచ్చెర్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఆర్ఏఆర్ఎస్ డీడీ డాక్టర్ ముకుందరావు

మంత్రి మనోహర్‌ను కలిసిన జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర

నర్సీపట్నం అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర శనివారం విజయవాడ జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం అభివృద్ధిపై చర్చించారు. పార్టీ పురోగతిపై మంత్రి ఆరా తీశారు. పార్టీ బలోపేతాకి కృషి చేయాలని సూచించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి సూచించినట్టు సూర్యచంద్ర తెలిపారు. అనంతరం మంత్రి మనోహర్‌ను సూర్యచంద్ర సన్మానించారు.


మంత్రి మనోహర్‌ను కలిసిన జనసేన ఇన్‌చార్జి సూర్యచంద్ర

కలప స్వాధీనం

నర్సీపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న రూ.లక్ష విలువ చేసే అకేసియా కలపను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం నర్సీపట్నం రేంజ్ అధికారి కేవీ రాజేశ్వరరావుకి ముందుగా అందిన సమాచారంతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. కోటవురట్ల మండలంలోని లింగాపురం వద్ద సెక్షన్ అధికారి వివేకనంద, గార్డు రాజుబాబు దాడులు చేసి వాహనంతో సహా కలపను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ కలపను నర్సీపట్నం డిపోనకు తరలించారు. అనుమతులు లేకుండా తరలిస్తున్న 152 అకేసియా కలప విలువకట్టగా రూ.1,05,918 వచ్చిందని సంబంధిత రేంజర్ రాజేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేసి అపరాధ రుసుం విధిస్తామని చెప్పారు.


అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న కలప

గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం

నాతవరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్థులు పొలం నుంచి వరి దుబ్బును రామాలయానికి తీసుకు వచ్చి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం గౌరీపరమేశ్వర్లను భక్తుల కోలాహలం మధ్య ఊరేగించారు. రామాలయంలో గౌరీపరమేశ్వర్లను నిలిపి సంక్రాంతి వరకు ఉత్సవాలను నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. సంక్రాంతి తర్వాత గౌరీ పరమేశ్వర్లను నిమజ్జనం చేస్తామని వారు చెప్పారు.


ఊరేగింపుకు సిద్ధం చేసిన గౌరీపరమేశ్వర్లు

జీఎస్టీ సంస్కరణలతో అన్నివర్గాలకు మేలు

▸▸ ఎలమంచిలి ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ సంస్కరణలతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని గురవప్ప కల్యాణ మండపంలో 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ పరికరాల ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. జీఎస్టీలో చేపట్టిన మార్పు కారణంగా పలు రకాల వస్తువుల ధరలు బాగా తగ్గాయన్నారు. దీనివల్ల పేదల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో పాలన సాగిస్తున్నట్టు చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలకు కూడా అదే తరహాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాధాన్యం ఇస్తు న్నట్టు చెప్పారు. అనంతరం జీఎస్టీ సంస్కరణలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే బాలికలపై కుక్క దాడి

రోలుగుంట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రావికమతం మండల కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహంలో 12 మంది బాలికలపై పిచ్చికుక్క దాడి ఘటనకు హాస్టల్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు స్పష్టం చేశారు. ఈ ఘటనపై జిల్లా జాయింట్ కలెక్టర్‌తో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహ అధికారి నిర్లక్ష్యంతోనే ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు నిర్మాణం నిమిత్తం చుట్టూ ఉన్న ప్రహరీ గోడను తొలగించి గ్రీన్ మ్యాట్‌ను కట్టి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే పిచ్చికుక్క దాడి ఘటనపై విచారణ చేపట్టి వసతిగృహ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి వలసయ్య, పాంగి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరలోవకొండ భూ సమస్యలు పరిష్కరించాలి

మాడుగుల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉరలోవకొండ భూ సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మాడుగుల మండలంలోని వీజే.పురం, కృష్ణాపురం, రావికమతం మండలం కొమిరి గ్రామాల్లో ఆరో విడత భూ పంపిణీలో పట్టాలు ఇచ్చిన 450 మంది రైతుల సర్వే నంబర్లు సరిచేస్తూ, వెబ్‌ల్యాండ్‌లో పేర్లు నమోదు చేసేలా గ్రామ సభలు నిర్వహించాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ గత నెల 27వ తేదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్న విషయాన్ని కూటమి నాయకులు గుర్తించాలని కోరారు. కలెక్టర్ ఆదేశాలు అధికారులు అమలు చేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సీపీఎం నాయకులు ఇరట నరసింహమూర్తి, కార్లి భవాని ఉన్నారు.

'సంక్షేమమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం'

బుచ్చెయ్యపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని జిల్లా సేవా ప్రముఖ్ గర్రెడ్డి జగదీశ్ పేర్కొన్నారు. మండలంలోని వడ్డాది ఎన్టీఎస్ స్కూల్ ఆవరణలో శనివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంక్షేమమే ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. సమాజంలో ఐక్యత పెంచడం ద్వారా దేశ బలాన్ని పెంచడం సంఘ్ ప్రధాన ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఎస్ స్కూల్ అధినేత రామరాజు, నాయకులు దూది రాజేశ్, జి.మహలక్ష్మినాయుడు, వై.సన్యాసిరావు పాల్గొన్నారు.

గురునాథరావుకు నివాళులు

బుచ్చెయ్యపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో దిబ్బిడి గ్రామంలో శనివారం మాజీ మంత్రి గుడివాడ గురునాథరావు జయంతి నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు గురునాథరావు విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు మాట్లాడుతూ గురునాథరావు ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా ఎన్నో సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.అచ్చంనాయుడు, దొండా లలిత, నారాయణమూర్తి, జి.చినబాబు, కె.జనార్ధనావు పి.మాణిక్యం, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటు చోరీ సంతకాల సేకరణకు అనుమతి ఇవ్వండి


పట్టణ సీఐకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సీపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటు చోరీ సంతకాల సేకరణకు అనుమతి ఇవ్వాలని డీసీసీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న కోరారు. ఈ మేరకు శనివాసం స్థానిక నాయకులతో కలిసి సీఐ గోవిందరావుకు వినతి పత్రం అందజేశారు. ఆదివారం జరిగే సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

రోగుల జీవితాల్లో వెలుగులు నింపుతూ...

విమ్స్‌లో స్పైనల్ అండ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్ ద్వారా వెన్నుముక, నాడీ వ్యవస్థ సమస్యలకు అత్యాధునిక వైద్య సేవలు

- రెండేళ్లుగా వేలాది మంది రోగులకు సాంత్వన చేకూరుస్తున్న వైద్య నిపుణులు
- రోజూ పదుల సంఖ్యలో బాధితుల రాక
- ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు

విశాఖపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గత కొన్నాళ్లుగా వెన్నుముక, నాడీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. వయసు రీత్యా, ప్రమాదాల వల్ల ఎక్కువ మంది వెన్ను సంబంధిత సమస్యలతో బాధపడుతుండగా, మరికొంతమంది బ్రెయిన్ స్ట్రోక్ బారినపడి కాళ్లు, చేతులు చచ్చుబడి కదల్లేని స్థితికి చేరుకుంటున్నారు. వీరిలో ఎంతో మంది శస్త్ర చికిత్సలు చేయించుకున్నా సాధారణ స్థితికి రాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరహా సమస్యలతో బాధపడేవాళ్లు కోలుకునేందుకు ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ వంటివి చేయించాల్సి ఉంటుంది. అయితే ఈ తరహా సేవలు పొందాలంటే బయట భారీ మొత్తంలో నగదు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఎంతోమంది వేలాది రూపాయలు చెల్లించే స్థోమత లేక మంచానికే పరిమితమై కాలం గడుపుతున్నారు. అటువంటి బాధితులకు మెరుగైన సేవలందించే ఉద్దేశంతో విమ్స్‌లో రెండేళ్ల కిందట స్పైనల్ అండ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లో రోజూ పదుల సంఖ్యలో రోగులకు మెరుగైన సేవలందించి వారు కోలుకునేలా చేస్తున్నారు. సుమారు రూ.40 లక్షల విలువ చేసే పరికరాలతో ఐసీయూకే పరిమితమైన ఎంతోమంది రోగులు నడిచి ఇంటికి వెళ్లేలా చేస్తున్నారు. వెన్ను, నాడీ సంబంధిత సమస్యలతో బాధపడే వారికి మాత్రమే కాకుండా ఎముకులకు సంబంధించిన సమస్యలతో బాధపడే వారికి వివిధ రకాల సేవలను అందిస్తున్నారు.



స్పైనల్ అండ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్

ఎలాంటి సేవలందిస్తున్నారంటే..

ఈ స్పైనల్ అండ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్‌లో న్యూరో కండిషన్స్. అంటే పెరాలసిస్ స్ట్రోక్ వచ్చి ఒక చెయ్యి, కాలు, రెండు చేతులు, రెండు కాళ్లు పడిపోయిన వారికి, గులియన్ సిండ్రోమ్, ప్రమాదాల వల్ల తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిపోయిన వారికి, జనరల్ కండిషన్స్ అంటే నెక్ పెయిన్, నడుము, తుంటి, భుజం, మోకాళ్లు, పాదాల్ల నొప్పులతో బాధపడేవారికి సేవలందిస్తున్నారు. ఆయా బాధితులకు రెండు రకాల సేవలను అందిస్తున్నారు. వీటిలో మొదటిది ఎక్సర్‌సైజ్ థెరపీ, రెండోది ఎలక్ట్రో థెరపీ. అదేవిధంగా కొన్ని రకాల సమస్యకు అడ్వాన్స్‌డ్ లేజర్ టెక్నాలజీ ట్రీట్‌మెంట్ చేస్తున్నారు.


రోగితో ఫిజియోథెరపీ చేస్తున్న వైద్య సిబ్బంది

నరాలు, కండరాల్లో రక్త ప్రసరణ జరిగేలా..

న్యూరో సంబంధిత సమస్యలతో బాధపడే వారిలో నరాలు, కండరాల్లో కదలిక ఉండదు. వీరికి ఎక్సర్‌సైజ్ థెరపీలోని సోల్డర్ పుల్స్, థెరా బాండ్స్ వెయిట్ కఫ్స్, క్వాడ్రిషప్స్ స్ట్రెంత్‌నింగ్, ఎలక్ట్రో థెరపీలో నెర్వ్ స్టిములేషన్, మజిల్ స్టిములేషన్, అనాలజిక్ పల్సర్, రష్యన్ కరెంట్స్, డయా డయానమిక్ కరెంట్స్ బరెస్ట్ టెన్స్‌తో చచ్చుబడిపోయిన నరాలు, కండరాల్లో రక్తప్రసరణ జరిగేలా చేసి కోలుకునేలా చేస్తారు. అంతేకాక స్కాన్ లేజర్, ప్రోబ్ లేజర్ అడ్వాన్స్‌డ్ వైద్య సేవలు అందిస్తున్నారు. నడుము నొప్పి, తుంటి నొప్పితో బాధపడేవారికి డీ కంప్రెషివ్ థెరపీలో కోలుకునేలా చేస్తున్నారు. బ్యాలెన్స్ సరిగా లేక ఇబ్బందులు పడే రోగులకు టిల్టింగ్ టేబుల్, బ్యాలెన్స్ బోర్డుతో నడిచేలా చేస్తున్నారు.

ఫేషియల్ పెరాలసిస్ బారినపడిన రోగులకు ఫేషియల్ స్టిములేషన్ చేసి సాధారణ స్థితికి వచ్చేలా చేస్తున్నారు. పాదం వద్ద తీవ్రమైన నొప్పితో అల్లాడే రోగులకు లేజర్ ట్రీట్‌మెంట్‌తో ఉపశమనం కలిగిస్తున్నారు. ప్రతినెలా 1,200 నుంచి 1,500 ఓపీ ద్వారా వచ్చే రోగులకు, మరో ఏడు వందల మంది ఇన్ పేషెంట్లకు వైద్య సేవలు అందజేస్తున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కొన్ని రోజులపాటు ఐసీయూలో ఉన్నవారికి బెడ్‌సోర్ మేనేజ్‌మెంట్ ద్వారా వీపు భాగంలో వచ్చే పుళ్లను తగ్గిస్తున్నారు. చెస్ట్ ఫిజియో ద్వారా ఊపిరితిత్తుల్లో చేరిన నీటిని తొలగిస్తున్నారు. రోగులకు మెరుగైన సేవలందించి కోలుకునేలా చేస్తున్నామని, ఈ సెంటర్‌కు వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని ఫిజియోథెరపిస్ట్ ఆదిత్య తెలిపారు.

బాధితుల కళ్లలో వెలుగులు చూస్తున్నాం

-డాక్టర్ కె.రాంబాబు, విమ్స్ డైరెక్టర్

ఈ సెంటర్‌లో చికిత్స కోసం వచ్చే ఎంతోమంది రోగులు నెలలు తరబడి అనేక ప్రాంతాల్లో థెరపీలు చేయించుకుని ప్రయోజనం లేక బాధ పడుతున్న వాళ్లున్నారు. విమ్స్‌కు వచ్చిన కొద్ది రోజుల్లోనే మెరుగైన ఫలితం కనిపిస్తుండడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక చోట కు వెళ్లినప్పుడు ఈ సేవలకు సంబంధించి రోగుల నుంచి భారీగా వసూలు చేస్తుండడాన్ని గుర్తించి నిరుపేదలకు ఉచితంగా ఈ తరహా సేవలను అందించాలనే ఉద్దేశంతో ఉన్నతాధికారులతో మాట్లాడి సెంటర్‌ను ఏర్పాటు చేశాం. సుమారు రూ.40 లక్షల విలువైన అత్యాధునిక పరికరాలతో వేలాది మందికి సేవలు అందిస్తున్నాం. తీవ్రమైన నొప్పులు, మెదడు సంబంధిత సమస్యలతో బాధపడే ఎంతో మందికి ఈ స్పైనల్ అండ్ న్యూరో రీహాబిలిటేషన్ సెంటర్ ఆశాకిరణంగా నిలుస్తోంది. ప్రతి నెల రెండు వేల మంది ఇక్కడ వివిధ రకాల సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం నలుగురు ఫిజియోథెరపిస్టులు, పదిమంది స్టాఫ్ నర్సులు, ఎనిమిది మంది ఎంఎన్‌వో, ఎఫ్ఎన్‌వోలు, ఇతర సిబ్బంది సేవలందిస్తున్నారు. ఉచితంగా అందిస్తున్న ఈ సేవలను బాధితులు సద్వినియోగం చేసుకోవాలి.

రూ.4.5 కోట్లతో కొత్తూరులో మెగా పార్కు

- శంకుస్థాపన చేసిన వీఎంఆర్‌డిఏ చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యే

కొత్తూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి మండలం మేజర్ పంచాయతీ కొత్తూరులో వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో సిటీ లెవెల్ మెగా పార్కు ఏర్పాటుకు శనివారం వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శంకుస్థాపన చేశారు. 5.68 ఎకరాల స్థలంలో రూ.4.5 కోట్లతో అనకాపల్లి పట్టణంతో పాటు సమీప గ్రామాల వాసులకు పచ్చదనం, పర్యావరణం, ఆహ్లాదకరం ఉట్టి పడేలా అత్యంత ఆధునిక సదుపాయాలతో మెగా ఉద్యానవనాన్ని ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. అనంతరం వీఎంఆర్‌డీఏ చైర్మన్‌ను ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణలు సత్కరించి నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, కూటమి నాయకులు మేడిశెట్టి సత్తిబాబు, కోన శ్రీను, బర్ల నాగరాజు, మేడిశెట్టి నూకరాజు, సత్య గోవింద తదితరులు పాల్గొన్నారు.


శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్, ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే, తదితరులు

రక్తమోడుతున్న రైలు పట్టాలు

... 5వ పేజీ తరువాయి

కనిపించదు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో రైల్వే ఉద్యోగితో పాటు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. తుని రైల్వే స్టేషన్లో కూడా పలువురు పట్టాలు దాటుతూ ప్రాణాలు కోల్పోయారు. ఇక తుని, పాయకరావుపేట పట్టణాల మధ్య తాండవ నదిపై ఉన్న రైల్వే వంతెనపై పట్టాల మధ్య ఉన్న కాలిబాటను రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు దగ్గర దారిగా ఎంచుకుని ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తూ పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. రెండు నెలల క్రితం రాత్రి సమయంలో తండ్రి, కొడుకులు తాండవ వంతెన దాటుతున్న సమయంలో రైలు రావడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విధంగా 2021 నుంచి ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు ఐదేళ్లలో తుని ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రైలు ప్రమాదాల్లో మొత్తం 344 మంది మృత్యువాత పడగా, వీరిలో రైలు నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి మృతి చెందినవారు 153 మందికాగా, పట్టాలు దాటుతూ రైలు ఢీకొన్న సంఘటనల్లో 153 మంది మరణించారు. అదే విధంగా 38 మంది రైలు పట్టాలపై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిలో 58 మంది ఎక్కడివారో వివరాలు తెలియక వీరందరినీ అనాథ శవాలుగా ఖననం చేశారు. దీనిపై తుని రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైలు ప్రమాదాల నివారణలో భాగంగా రైల్వే పోలీసులు, ఆర్‌పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు అవగాహన కల్పించడంతో పాటు రైలు వచ్చే సమయంలో మైకు ద్వారా ప్రయాణికులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు.

రిజిస్ట్రేషన్ల ఆదాయం భేష్

... 5వ పేజీ తరువాయి

ఆదాయం వృద్ధి 107.23 శాతంగా నమోదైంది.

అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అత్యధికంగా రూ.15.14 కోట్ల ఆదాయం వచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా నక్కపల్లి కార్యాలయంలో రూ.8.75 కోట్లు, ఎలమంచిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రూ.10.06 కోట్ల ఆదాయం సమకూరింది. తక్కువగా కె.కోటపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రూ.2.90 కోట్ల ఆదాయం వచ్చింది.

గోవాడ మహాజన సభ నిర్వహించాల్సిందే..

... 5వ పేజీ తరువాయి

ఫ్యాక్టరీ భవిష్యత్తుపై, చెరకు రైతుల బకాయిలపై కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉదాసీనంగా వ్యవహరించడం చూస్తే, ఏదో విధంగా ఫ్యాక్టరీని మూసివేయించాలన్న ఉద్దేశంలో ఉన్నట్టు కనిపిస్తున్నదని విమర్శించారు. రైతులకు చెల్లించవలసి బకాయిలు రూ.29 కోట్లు చెల్లించి, వచ్చే సీజన్‌లో ఫ్యాక్టరీ క్రషింగ్ కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. తక్షణం మహాజన సభ వాయిదా నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, సభ తేదీ ప్రకటించి రైతులు, అఖిలపక్షాల నేతలతో సమావేశం నిర్వహించి గోవాడ రైతులకు, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే సీజన్‌కు ఫ్యాక్టరీని నడిపించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు గండి నాయనిబాబు, ఎస్‌వీ నాయుడు, చిరంజీవి ు పాల్గొన్నారు.

చక్కని వసతి సమకూరేలా..

... 5వ పేజీ తరువాయి

పనులు ఉన్నాయి. ఈ ప్రతిపాదనలు బీసీ సంక్షేమ శాఖ నుంచి కలెక్టర్‌కు వెళ్లాయి.

అధికారులు గుర్తించిన పనులు

బుచ్చెయ్యపేట బీసీ బాలుర వసతి గృహంలో రూ.24.7 లక్షలతో మరమ్మతులు చేయాలని గుర్తించారు. చీడికాడ మండలం అప్పలరాజుపురం బీసీ బాలుర వసతి గృహానికి రూ.16.7 లక్షలు, చీడికాడ మండలం తురువోలు బీసీ బాలుర వసతి గృహానికి రూ.17.8 లక్షలు, చోడవరం బీసీ బాలుర వసతి గృహానికి రూ.23 లక్షలు, గొలుగొండ బాలుర వసతి గృహానికి రూ.26.8 లక్షలు, రావికమతం బీసీ బాలికల వసతి గృహానికి రూ.30 లక్షలు, రోలుగుంట బీసీ బాలుర హాస్టల్‌కు రూ.36 లక్షలు, వి.మాడుగుల బీసీ బాలుర వసతి గృహానికి రూ.27 లక్షలు, వి.మాడుగుల మండలం కింతలి బీసీ బాలుర వసతి గృహానికి రూ.26.6 లక్షలు, కోటవురట్ల ఇంటిగ్రేటెడ్ బీసీ హాస్టల్‌కు రూ.27 లక్షలు, నక్కపల్లి మండలం గొడ్డిచర్ల బీసీ బాలుర వసతి గృహానికి రూ.30 లక్షలు, నర్సీపట్నం మండలం వేములపూడి ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు రూ.39 లక్షలు, వేములపూడి బీసీ బాలికల వసతి గృహానికి రూ.39 లక్షలు, నర్సీపట్నం బీసీ బాలికల వసతి గృహానికి రూ.25.7 లక్షలు, నర్సీపట్నం బీసీ బాలుర వసతి గృహానికి రూ.28 లక్షలు, ఎస్.రాయవరం బీసీ బాలుర వసతి గృహానికి రూ.22 లక్షలు, దేవరాపల్లి బీసీ బాలుర వసతి గృహానికి రూ.27 లక్షలు, కె.కోటపాడు బీసీ కళాశాల బాలుర వసతి గృహానికి రూ.34.6 లక్షలు, కె.కోటపాడు మండలం కోరువాడం బీసీ బాలుర వసతి గృహానికి రూ.32.2 లక్షలు, పరవాడ మండలం లంకెలపాలెం బీసీ బాలుర వసతి గృహానికి రూ.25 లక్షలు, తానాం బీసీ బాలుర వసతి గృహానికి రూ.20 లక్షలతో మరమ్మతులు చేయించాలని ప్రతిపాదించారు.

ఏపీఈడబ్ల్యూఐడీసీ ప్రతిపాదించిన పనులు

అనకాపల్లిలో బీసీ బాలికల కళాశాల వసతి గృహానికి రూ.3 లక్షలు, బీసీ బాలుర గృహానికి రూ.12.4 లక్షలు, గోవాడ బీసీ బాలికల వసతి గృహానికి రూ.12.5 లక్షలు, కశింకోట బీసీ బాలుర వసతి గృహానికి రూ.5.2 లక్షలు, పాయకరావుపేట బీసీ బాలుర కళాశాల వసతి గృహానికి రూ.17.5 లక్షలు, రావులమ్మపాలెం బీసీ బాలుర వసతి గృహానికి రూ.18 లక్షలు, మల్లునాయుడుపాలెం బీసీ బాలుర వసతిగృహానికి రూ.7.5 లక్షలు, ఎలమంచిలి బీసీ బాలుర కళాశాల వసతి గృహానికి రూ.12.5 లక్షలతో మరమ్మతులు చేయాలని ఏపీ విద్యా మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ అధికారులు ప్రతిపాదించారు.

క్రైం... crime news

భవనం పైనుంచి పడి తాపీమేస్త్రీ మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు
- దేశపాత్రునిపాలెం శివారు ఆదిత్యనగర్‌లో ఘటన


పట్టా నర్సింగరావు (ఫైల్ ఫొటో)

పరవాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి ప్రమాదవశాత్తూ కింద పడిపోవడంతో ఓ తాపీమేస్త్రీ మృతి చెందగా, మరో మేస్త్రీ తీవ్ర గాయాల పాలయ్యాడు. జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం శివారు ఆదిత్యనగర్‌లో శనివారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. దీనకి సంబంధించి పరవాడ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని భరణికం గ్రామానికి చెందిన పట్టా నర్సింగరావు(47), శ్రీకాకుళం జిల్లాకు చెందిన రుణములితో పాటు మరికొందరు కలిసి ఆదిత్యనగర్‌లోని మూడంతస్థుల భవన నిర్మాణ పనులు గత కొన్ని రోజులుగా చేపడుతున్నారు. శనివారం మధ్యాహ్నం భోజనాలు ముగించుకొని పని ప్రారంభించారు. పట్టా నర్సింగరావు, రుణములి కలిసి మూడో అంతస్థు ప్లాస్టింగ్ పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో వీరు నిల్చున్న పరంజి కర్ర విరిగిపోవడంతో ఆ ఇద్దరూ కింద పడి తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలో నర్సింగరావును తొలుత అగనంపూడి సీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందజేశారు. మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో మృతి చెందాడు. రుణములి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. కాగా మృతుడు నర్సింగరావుకు భార్య అమ్మాజీ, కుమారుడు రమేశ్, కుమార్తె అశ్విని ఉన్నారు. ఈ మేరకు సీఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని యువకుడి మృతి


హర్ష వర్ధన్ (ఫైల్ ఫొటో)

బుచ్చెయ్యపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుముందానిపేట సమీపంలోని దాడి సత్యనారాయణ కళ్లాల వద్ద శనివారం జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందినట్టు అదనపు ఎస్ఐ భాస్కరరావు తెలిపారు. ఆయన అందించిన వివరాలిలా ఉన్నాయి. శనివారం ఉదయం పదిన్నర గంటలకు కుముందానిపేట గ్రామానికి చెందిన అన్న దమ్ములు ఆది భవాని చందు, హర్షవర్ధన్‌లు వడ్డాదిలో సినిమా చూడడానికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. సినిమా చూసి తిరిగి స్వగ్రామం వస్తుండగా దాడి సత్యనారాయణ కళ్లాల వద్ద కోనాం నుంచి విజయరామరాజుపేట వైపు వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో హర్షవర్ధన్ అపస్మారక స్థితి చేరుకోగా. కారు యజమాని వెంటనే చోడవరం ఆసుపత్రికి తరలించాడు. అక్కడ వైద్యులు వైద్యం అందిస్తుండగా హర్షవర్ధన్ మృతి చెందాడు. అన్న ఆది భవాని చందు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తండ్రి గిరిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అదనపు ఎస్ఐ భాస్కరరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చోడవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని ఆయన తెలిపారు.

సముద్రంలో వేటకెళ్లిన మత్స్యకారుడు గల్లంతు

- ముత్యాలమ్మపాలెం తీరంలో ఘటన


అర్జిల్లి బంగార్రాజు (ఫైల్ ఫొటో)

పరవాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతైన ఘటన ముత్యాలమ్మపాలెం తీరంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీనికి సంబంధించి తోటి మత్స్యకారులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన చింతకాయల కొండబాబు, చింతకాయల కొర్లయ్య, మేరుగు ముత్యాలు, చింతకాయల మధు, చింతకాయల హరి, అర్జిల్లి బంగార్రాజు (18) కలిసి శనివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో బోటుపై ముత్యాలమ్మపాలెం సముద్రంలోకి చేపల వేటకు బయలుదేరారు. బయలుదేరిన కొద్దిసేపటికే ఒక్కసారిగా పెద్ద కెరటం వీరి బోటును బలంగా ఢీకొట్టింది. దీంతో బోటులో ఉన్న అర్జిల్లి బంగార్రాజు సముద్రంలోకి జారిపడి గల్లంతయ్యాడు. వెంటనే తోటి మత్స్యకారులు మూడు తెప్పలతో గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. విషయం తెలుసుకున్న పరవాడ తహశీల్దార్ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రమాదవశాత్తూ కాలువలో పడి వ్యక్తి మృతి

అనకాపల్లి టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మపాల చెర్లోపల్లి కాలువలో ప్రమాదవశాత్తూ పడి ఒక వ్యక్తి మృతి చెందినట్టు శనివారం అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్ఐ ఎస్. భాస్కరరావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తుమ్మపాల గవరపేటవీధికు చెందిన కొణతాల సత్యనారాయణ(56) ఏలూరులో క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. తొమ్మిదో తేదీన స్వగ్రామానికి వచ్చిన ఆయన పదో తేదీ రాత్రి పది గంటల సమయంలో బయటకు వచ్చాడు. శనివారం ఉదయం తుమ్మపాల గ్రామంలో ఉన్న చెర్లోపలి కాలువలో సత్యనారాయణ మృతి చెంది ఉండడంతో స్థానికులు అతని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుని భార్య లక్ష్మీకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504